


# విజ్ఞాన కేంద్రంగా అంబేడ్కర్ భవన్



**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్‌లోని అంబేడ్కర్ భవన్‌ను విజ్ఞాన కేంద్రంగా తీర్చిదిద్దనున్నట్లు ఎస్సీ సంక్షేమశాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఓ ప్రకటనలో తెలిపారు. దళిత విద్యార్థులు, నిరుద్యోగ యువత ఉన్నతస్థాయికి చేరుకునేందుకు విద్య, సాంకేతిక, ఉపాధి అవకాశాలను ఒకే వేదికపై అందించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు. కాచిగూడలోని బాబూ జగ్జీవన్‌రామ్ విద్యార్థి వసతి భవనాన్ని మోడల్ హాస్టల్ కాంప్లెక్స్‌గా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఈ రెండు కేంద్రాల కోసం ప్రభుత్వం రూ.50 కోట్లు ఖర్చు చేస్తోందని తెలిపారు. విజ్ఞాన కేంద్రంలో ప్రపంచస్థాయి గ్రంథాలయం, డిజిటల్ లెర్నింగ్ హబ్; సివిల్స్, గ్రూప్స్, బ్యాంకింగ్, ఎస్ఎస్‌సీ, రైల్వే తదితర పరీక్షలకు శిక్షణ, కెరీర్ గైడెన్స్, నైపుణ్య అభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు.

# సైబర్ ఖాతాల బాధితులకు భారీ ఊరట

- స్తంభింపజేసిన ఖాతాలు ఆన్‌లైన్‌లోనే అన్‌ఫ్రీజ్!
- ఐ4సీ ప్రయోగాత్మక చర్యలు
- త్వరలోనే అధికారికంగా అందుబాటులోకి




**హైదరాబాద్ పెన్ పవర్:** సైబర్ నేరస్థుల ఖాతాల్లోంచి మీ ఖాతాలకు డబ్బులు జమయ్యాయంటూ బ్యాంకు అధికారులు ఖాతాలు స్తంభింపజేస్తుంటారు.. మ్యూల్ ఖాతాలతో లావాదేవీలు జరిపారంటూ పోలీసులు కూడా ఎకౌంట్‌లు ఫ్రీజ్ చేస్తుంటారు.. దీంతో ఏం చేయాలో తెలియక, ఎవరిని సంప్రదించాలో అర్థంగాక చాలామంది తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడిచిన 20 నెలల వ్యవధిలో దేశవ్యాప్తంగా దాదాపు 27 లక్షల ఖాతాలు ఇలా నిలిపివేశారు. ఇలాంటి సైబర్ ఖాతాల బాధితులకు త్వరలోనే ఊరట కలగనుంది. బ్యాంకులు, పోలీస్‌స్టేషన్ల చుట్టూ తిరగకుండా, ఉన్నచోటి నుంచే సమస్య పరిష్కరించేలా ఇండియన్ సైబర్ క్రైం కోఆర్డినేషన్ సెంటర్ (ఐ4సీ) చర్యలు తీసుకుంటోంది. ఇది అందుబాటులోకి వస్తే ఖాతాలు నిలిపివేయడం వల్ల ఇబ్బందులు పడుతున్న వారు ఆన్‌లైన్‌లోనే ఫిర్యాదు చేయవచ్చు. సైబర్ నేరాల్లో వారి ప్రమేయం లేకపోతే వెంటనే బ్యాంకు ఖాతాను పునరుద్ధరిస్తారు.

**విమర్శల నేపథ్యంలో..**

సైబర్ నేరగాళ్లు తమ ఉనికి బయటపడకుండా దోచుకున్న సొమ్మును మ్యూల్ ఖాతాల్లోకి మళ్లిస్తున్న సంగతి తెలిసిందే. అంటే అద్దె ప్రాతిపదికన ఖాతాలు సమకూర్చుకొని, కొట్టేసిన డబ్బును తొలుత వాటిలోకి జమచేసి, అక్కడ నుంచి వేర్వేరు ఖాతాలకు మళ్లించి.. చివరగా విదేశాలకు తరలిస్తున్నారు. డబ్బు వస్తుందన్న ఆశతో కొంతమంది వారికి తమ బ్యాంకు ఖాతాలు ఇచ్చి చిక్కుల్లో పడుతున్నారు. ఒక మ్యూల్ ఖాతాతో లావాదేవీలు జరిపినా ప్రతి ఖాతాను స్తంభింపజేయడం అనేది విమర్శలకు దారి తీస్తోంది. ఉదాహరణకు ఒక యువకుడు తన ఖాతాను నేరగాళ్లకు అద్దెకు ఇచ్చాడనుకోండి. అందులో పడ్డ డబ్బును నేరగాళ్లు చెప్పిన ఖాతాల్లోకి మళ్లించాడు. కానీ నేరంతో సంబంధం లేకపోయినా ఆర్థిక లావాదేవీలకు సంబంధించి అతడు మరికొంత మందికి డబ్బు బదిలీ చేసి ఉండవచ్చు. వారు మరికొందరికి బదిలీ చేసి ఉండవచ్చు. ఇలా ఒక మ్యూల్ ఖాతా నుంచి ఎన్ని ఖాతాల్లోకి డబ్బు బదిలీ అవుతుందో వాటన్నింటినీ స్తంభింపజేస్తున్నారు. దాంతో ఏ నేరమూ చేయని బాధితులు లబోదిబోమంటున్నారు. ఎక్కడో బిహార్, ఉత్తర్‌ప్రదేశ్‌లోని మారుమూల పోలీస్‌స్టేషన్ నుంచి వచ్చిన ఫిర్యాదు మేరకు ఖాతా నిలిపివేశామని, పునరుద్ధరించుకోవాలంటే వారినే సంప్రదించాలని చెబుతూ బ్యాంకు అధికారులు చేతులు దులుపుకొంటున్నారు. వారిని ఎలా సంప్రదించాలో తెలియక ఖాతాదారులు నానా ఇబ్బందులు పడుతున్నారు.

**నిర్ధారిస్తే వెంటనే చర్యలు**

దీనిపై దేశవ్యాప్తంగా పెద్దఎత్తున ఫిర్యాదులు వెల్లువెత్తుతుండటంతో

-5 లో

# చదువుతోపాటు ప్రతిరోజూ పఠనం...ఆటలు

**1-9వ తరగతి విద్యార్థులకు సెప్టెంబరు వరకు రెమిడియల్ తరగతులు**

**ప్రతి మూడో శనివారం నో బ్యాగ్ డే**

**2026-27 అకడమిక్ క్యాలెండర్ విడుదల**




**హైదరాబాద్ పెన్ పవర్:** పాఠశాలల్లో పిల్లలకు పాఠ్యాంశాల బోధనతో పాటు ప్రతిరోజూ క్రీడలు నిర్వహించాలి. పిల్లలతో కథలు లేదా పత్రికలు, మ్యాగజైన్లు లాంటి వాటిని అరగంట చదివించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ప్రార్థన సమయంలో లేదా అది పూర్తయిన తర్వాత తరగతి గదిలో ఐదు నిమిషాల పాటు విద్యార్థులకు యోగా లేదా ధ్యానం తప్పనిసరి. ఈ మేరకు విద్యాశాఖ 2026-27 విద్యా సంవత్సరం అకడమిక్ క్యాలెండర్‌ను విడుదల చేసింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న నేపథ్యంలో ఈసారి అకడమిక్ క్యాలెండర్‌లోనే ప్రతిరోజూ క్రీడలు/ఆటలు నిర్వహించాలని విద్యాశాఖ పొందుపరిచినట్లు భావిస్తున్నారు. ప్రతి నెలా మూడో శనివారం నో బ్యాగ్ డే అమలు చేస్తారు. ఈ సారి మొత్తం 227 రోజుల పాటు పాఠశాలలు పనిచేస్తాయి. పదో తరగతి సిలబస్‌ను వచ్చే జనవరి 10వ తేదీ నాటికి... మిగిలిన తరగతులకు ఫిబ్రవరి 28 నాటికి పూర్తి చేయాలని పేర్కొంది. ఈసారి కూడా వచ్చే ఏప్రిల్ 23వ తేదీ చివరి పనిదినం. అంటే వచ్చే సంవత్సరం ఏప్రిల్ 24 నుంచి జూన్ 13వ తేదీ వరకు వేసవి సెలవులుంటాయి. 2027 మార్చి 15 నుంచి చివరి పనిదినం వరకు ఒంటిపూట బడులు నిర్వహిస్తారు. తొలిసారిగా ఈ విషయాన్ని కూడా విద్యా క్యాలెండర్‌లో పొందుపరచడం విశేషం.

**19 వరకు బడిబాట**

1-9 తరగతుల విద్యార్థులకు భోజన విరామం తర్వాత సెప్టెంబరు వరకు ప్రతిరోజూ ఒక సబ్జెక్టుపై రెమిడియల్ తరగతులు నిర్వహించాలి. దానివల్ల వెనకబడ్డ విద్యార్థులు సబ్జెక్టులపై అవగాహన పెంచుకుంటారు.

మే 14న ప్రారంభమైన బడిబాట కార్యక్రమాన్ని ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగించాలి

గత ఏడాది స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను ఆరు నుంచి ఏడుకు పెంచగా...ఈసారి మళ్లీ ఆరుకు తగ్గించారు. వాటిని జులై, ఆగస్టు, సెప్టెంబరు, నవంబరు, డిసెంబరు, ఫిబ్రవరిలో నిర్వహిస్తారు

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సమావేశాలను ప్రతి నెల మూడో శనివారం నిర్వహించాలి

2025-26కు రాష్ట్రీయ బాల వైజ్ఞానిక ప్రదర్శన(ఆర్ఎస్‌బీవీపీ) జాతీయస్థాయి ఎగ్జిబిషన్ పోటీలను అక్టోబరులో నిర్వహించాలి. 2026-27 ఆర్ఎస్‌బీవీపీ జిల్లా స్థాయి పోటీలను నవంబరు/డిసెంబరులో, రాష్ట్రస్థాయి పోటీలను డిసెంబరు/జనవరిలో జరపాలి. 2026-27 సదరన్ ఇండియా సైన్స్ ఫెయిర్‌ను జనవరిలో నిర్వహించాలి

2024-25 ఇన్‌స్పైర్ జాతీయ పోటీలను ఆగస్టు/ సెప్టెంబరులో, 2025-26కు సంబంధించి జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ పోటీలను అక్టోబరు/నవంబరులో, రాష్ట్రస్థాయి ప్రాజెక్టు పోటీలను డిసెంబరు/జనవరిలో చేపట్టాలి.

**ఎఫ్ఏ పరీక్షల షెడ్యూల్ ఇదీ...**

ఎఫ్ఏ-1: జులై 31 నాటికి పూర్తి
ఎఫ్ఏ-2: సెప్టెంబరు 21 నాటికి
ఎస్ఏ-1: అక్టోబరు 1 నుంచి 9 వరకు
ఎఫ్ఏ-3: డిసెంబరు 10 నాటికి
ఎఫ్ఏ-4: 2027 జనవరి 27 నాటికి పదో తరగతికి, ఫిబ్రవరి 15వ తేదీ నాటికి మిగిలిన తరగతులకు
ఎస్ఏ-2( 1-9 తరగతులకు): ఏప్రిల్ 9 నుంచి 19 వరకు
ప్రీ ఫైనల్(10వ తరగతికి): ఫిబ్రవరి 28 నాటికి పూర్తి
పదో తరగతి వార్షిక పరీక్షలు: 2027 మార్చిలో.

**ముఖ్యమైన పండగల సెలవులు...**

దసరా: అక్టోబరు 10-22 వరకు (13 రోజులు)
క్రిస్మస్: డిసెంబరు 23-27 వరకు (5 రోజులు)
సంక్రాంతి(మిషనరీ బడులకు మినహా): జనవరి 13-17 (5 రోజులు)

01
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
క్లాసీఫైడ్ యాడ్స్
కేవలం
యాడ్ 100/-కే
' ఐదు రోజులకు '
'4 సెం.మీ 4 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# ఇదీ తెలంగాణ దమ్ము

## యాసంగి వరి సాగులో రాష్ట్రం అగ్రస్థానం



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశంలో 2025-26 యాసంగి(రబీ) సీజన్‌లో వరి సాగుతోపాటు ధాన్యం కొనుగోళ్లలో తెలంగాణ అగ్రస్థానంలో నిలిచింది. రాష్ట్రవ్యాప్తంగా 59.90 లక్షల ఎకరాల్లో వరి సాగు చేసినట్లు ప్రణాళికశాఖ నివేదికలో తెలిపింది. తమిళనాడులో 30.76, ఏపీలో 17.29 లక్షల ఎకరాల్లో సాగైంది. దేశంలో మొత్తం యాసంగి వరి సాగు విస్తీర్ణంలో సగానికిపైగా తెలంగాణలోనే ఉంది. రబీ, ఖరీఫ్ రెండు సీజన్లను కలిపి చూస్తే మాత్రం అత్యధిక సాగు విస్తీర్ణంలో ఉత్తర్‌ప్రదేశ్ తొలి స్థానంలో, తెలంగాణ రెండో స్థానంలో ఉంది. రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్లు శనివారం నాటికి 72.30 లక్షల టన్నులకు చేరాయి. మరో వారంపాటు కొనుగోళ్లు జరగనుండటంతో ఈ సంఖ్య 75 లక్షల టన్నులు దాటే అవకాశాలున్నాయి. తమిళనాడు, ఏపీ కలిపి ధాన్యం కొనుగోళ్లు 40 లక్షల టన్నులలోపే ఉన్నాయి.వానాకాలం(ఖరీఫ్)తో పోలిస్తే చాలా రాష్ట్రాల్లో యాసంగిలో వరి సాగు తక్కువగా ఉంటుంది. నీటి కొరతే దీనికి ప్రధాన కారణం. తెలంగాణలో ప్రాజెక్టుల ద్వారా నీటి లభ్యత, వ్యవసాయానికి ఉచిత విద్యుత్తు, సన్నాలకు బోనస్, రైతుభరోసా పథకాలు అమలు చేస్తుండటంతోపాటు ధాన్యం కొనుగోళ్లు చేపడుతుండటంతో మిగతా రాష్ట్రాల కంటే వరి సాగు, దిగుబడి అధికంగా ఉంటోంది. ఖరీఫ్‌లో 69.90 లక్షల ఎకరాల్లో, 59.90 లక్షల ఎకరాల్లో కలిపి మొత్తం 129.80 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. రెండు సీజన్లు కలిపి సుమారు 282 లక్షల టన్నుల దిగుబడి వచ్చినట్లు పౌరసరఫరాల సంస్థ వర్గాలు చెబుతున్నాయి.



# రాజిరెడ్డి అభినందన సభలో మాట్లాడుతున్న మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్ పెన్ పవర్:** జలమండలి గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ ద్వారా కాంగ్రెస్ జెండా ఎగుర వేశామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ పేర్కొన్నారు. కార్మికుల మద్దతు కాంగ్రెస్ ప్రభుత్వానికే ఉందని ఎన్నికల ఫలితాలు స్పష్టం చేశాయన్నారు. సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా విజయం సాధించిన మొగుళ్ల రాజిరెడ్డి అభినందన సభ ఆదివారం గాంధీభవన్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహేశ్‌కుమార్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. "రానున్న జీహెచ్‌ఎంసీ ఎన్నికల్లోనూ విజయం

-5 లో

# రాఘవాపురంలో విషాదం..

ఆచూకీ కోసం గాలింపు.. బావిలో మృతదేహం



**పెన్ పవర్,** మండలంలోని రాఘవాపురం గ్రామంలో ఆదివారం విషాద ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఎల్లంకి రామకృష్ణ (45) పాత బావిలో మృతదేహంగా కనిపించడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, రామకృష్ణ గత 15 సంవత్సరాలుగా పత్తి, మిర్చి వ్యాపారం నిర్వహిస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. సాధారణంగా వ్యాపార పనుల నిమిత్తం బయటకు వెళ్లినప్పుడు తప్పనిసరిగా తన మొబైల్ ఫోన్, ద్విచక్ర వాహనాన్ని వెంట తీసుకెళ్లేవారని కుటుంబ సభ్యులు తెలిపారు.

అయితే ఆదివారం తెల్లవారుజాము నుంచి రామకృష్ణ ఇంటి వద్ద కనిపించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. వ్యాపారానికి వెళ్లి ఉంటే ఫోన్, బైక్ వెంట తీసుకెళ్లేవారని, కానీ అవి రెండూ ఇంటి వద్దే ఉండటంతో అనుమానం వచ్చిన కుటుంబ సభ్యులు బంధువులు, స్నేహితులు, పరిసర ప్రాంతాల్లో గాలింపు చర్యలు చేపట్టారు.

ఈ క్రమంలో సాయంత్రం సుమారు నాలుగు గంటల సమయంలో ఇంటి సమీపంలో ఉన్న పాత బావి వద్ద రామకృష్ణకు చెందిన చెప్పులు కనిపించాయి. దీంతో అనుమానం మరింత బలపడటంతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు బావిలోకి దిగి పరిశీలించగా రామకృష్ణ మృతదేహం కనిపించింది. వెంటనే గ్రామంలో విషాద వాతావరణం నెలకొంది.

సమాచారం అందుకున్న స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని కుటుంబ సభ్యులను ఓదార్చారు. రామకృష్ణ మృతితో ఆయన భార్య, పిల్లలు, బంధువులు కన్నీరుమున్నీరుగా విలపించారు. గ్రామంలో మంచి పేరు సంపాదించుకున్న వ్యాపారి ఆకస్మిక మృతితో గ్రామస్తులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. రామకృష్ణ బావిలో పడటానికి గల కారణాలు ఏమిటి, ఇది ప్రమాదవశాత్తు జరిగిందా లేదా ఇతర కారణాలేమైనా ఉన్నాయా అనే విషయాలు అధికారుల విచారణలో తేలాల్సి ఉంది. ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. పోలీసుల దర్యాప్తు అనంతరం మరిన్ని విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# సిపిఐ ( ఎంఎల్ )మాస్ లైన్ ప్రజాపంథా లో భారీ చేరికలు

పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన గుమ్మడి



**పెన్ పవర్,** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం బోయి తండా గ్రామపంచాయతీ పరిధిలోగల సర్వే తండా
గ్రామం నుంచి సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ప్రజాపంద పార్టీలో భారీగా చేరికలు.

ఈరోజు అనగా 7- 6- 2026న ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసన్న, ప్రజాపంద రాష్ట్ర నాయకులు నాయని రాజన్న ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈసం శంకర్ ఇల్లందు మండల కార్యదర్శి పూనం కుమార్ జిల్లా నాయకులు యాకూబ్ షావలిఅన్న . డివిజన్ నాయకులు కొమరం శాంతారావు.కొమరారం సర్పంచ్ లిఅజ్మీర బిచ్చన్న ఆ ప్రాంత ఆర్గనైజర్ బుర్ర రాఘవులు మాణిక్యారం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి బండారి సత్యం బోయ తండా పంచాయతీ ఐదవ వార్డ్ మెంబర్ ఇస్లావత్ కోటేష్ పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి అక్క ల ఆధ్వర్యంలో 40 కుటుంబాలకు ప్రజాపంథా కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య డివిజన్ నాయకులు యాకుబ్ షావలి మహిళా సంఘ జిల్లా నాయకురాలు కోరం మూతక్క మండల నాయకులు తెలుగు శాంతారావు వాంకుడోత్ శంకర్ దారావత్ దేవా తనకం సత్యం గూగులొత్ బద్రు హరిలాల్ తదితరులు పాల్గొన్నారు

ప్రజాపంథా పార్టీలో జాయిన్ అయిన.గంగావతి పీక్నా, భూక్య అరుణ్, గంగావత్ అరుణ్, గంగావత్ హచ్చ, గుగులోతు తిరుపతి, గంగావత్ కస్నా , గంగావత్ సుమన్, గంగావత్ పడతి, బానోత్ సేవ, బానోత్ దేశ్క, బానోత్ లక్య, బానోత్ వస్య, గంగావత్ మంగీలాల్, సపావట్ కిషన్, వాంకుడోత్ ధర్మ, గంగావత్ నిరజ్, బానోత్ వెంకన్న, అజ్మీర చంద్రు, బానోతు పత్త, గంగావత్ చిన్న, గంగావత్ హీరోచంద్, మాలోత్ హౌసింగ్, ఇస్లావత్ సుధాకర్బానోతు విజయ, భూక్య అనూష ,భానోత్ శారద , భూక్య వాలి, మాలోత్ మంగి గంగావత్ సావిత్రి గంగావత్ గోరి, గంగావత్ గంగ, గంగావత్ కాంతి, బానోత్ సోమ్లి, బానోత్ హంప్లి, ముఖ్య మంగ్లీ , గంగావత్ సుమన్, బానోత్ కిషన్, బద్రు, లస్కర్, తదితరులు పాల్గొన్నారు

# మండుటెండలో తల్లాడ మండలంలో సుడిగాలి పర్యటన చేసిన ఎమ్మెల్యే రాఘమై దయానంద్





**17,41,500 సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే**

**మంగాపురంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం**

**పెన్ పవర్,** తల్లాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా. మట్టా రాగమయి దయానంద్ ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా మొత్తం 63 మంది లబ్ధిదారులకు రూ.17,41,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అనారోగ్యం మరియు ఇతర అత్యవసర పరిస్థితుల్లో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో అండగా నిలుస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

అనంతరం లబ్ధిదారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకుని, భవిష్యత్తులో కూడా ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు

**తెలగవరంలో నూతన గృహప్రవేశానికి హాజరు**

తల్లాడ మండలం తెలగవరం గ్రామంలో నూతన గృహప్రవేశం ఆదివారం సర్పంచ్ కాళోజి ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాగమయి హాజరై నూతన గృహప్రవేశం లో పాల్గొన్నారు లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

**మంగాపురంలో 20 లక్షల రూపాయలతో నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయం ప్రారంభోత్సవం**

మంగాపురం గ్రామంలో సర్పంచ్ నాగ నరసింహారావు ఉపసర్పంచ్ చింటూ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. మరిన్ని సంక్షేమ పథకాలను ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అన్నారు. త్వరలో అర్హులైన అందరికీ కొత్త పెన్షన్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం స్థల దాతలను అభినందించారు.

కొత్త వెంకటగిరి గ్రామంలో నూతన గృహ ప్రవేశాలు

తల్లాడ మండలం కొత్త వెంకటగిరి సర్పంచి దీవెల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నూతన గృహప్రవేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాంగ్రెస్ కమిటీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవింద్ శ్రీనివాసరావు, తల్లాడ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు, ఎంపీడీవో శ్రీధర్ రాజు, తల్లాడ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దగ్గుల రఘుపతి రెడ్డి, దుండేటి వీరారెడ్డి, హెచ్చి కృష్ణారెడ్డి, గంగాదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు,జక్కంపూడి కిషోర్, దీవెల కృష్ణయ్య,తల్లాడ మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, అన్నారుగూడెం వీడిసి చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ మమత,మాజీ ఎంపిటిసి తాళ్ల జోసఫ్, పినపాక సర్పంచ్ గుర్రం శ్రీను, రాయల రాము, మాజీ సర్పంచ్ శీలం కోటిరెడ్డి, కొమ్మినేని బాబు,అన్నెం కోటిరెడ్డి, ఎర్రి నరసింహారావు, వెంగన్నపేట సర్పంచ్ మౌనిక, మాజీ జెడ్పిటిసి ముకర ప్రసాద్, అంబేద్కర్ నగర్ ఉప సర్పంచ్ మార్సకట్ల బాబు, గణేశుల రవి, గోపాలపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు తాళ్ల వెంకటి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు అడప అనిల్ , వరికొల్లు వంశీ,లోకల్ కేవీ, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు అజయ్, అన్ని గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు, మాజీ ప్రజా ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, లబ్ధిదారులు మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# అటవీ జంతువుల వేట, చెట్ల నరికివేతపై కఠిన చర్యలు: ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత



**పెన్ పవర్,** అటవీ జంతువుల వేట, చెట్ల నరికివేతపై కఠిన చర్యలు తప్పవని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత హెచ్చరించారు.పినపాక మండలం ఈ బయ్యారంలో ఆదివారం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ స్నేహలత మాట్లాడుతూ అటవీ జంతువులను వేటాడినా, చెట్లను అక్రమంగా నరికినా కఠిన చర్యలు తీసుకుని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. అటవీ సంపద, వన్యప్రాణుల సంరక్షణ కోసం అడవి ప్రాంతాల్లో సోలార్ ఆధారిత సీసీ కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కెమెరాల ద్వారా అటవీ ప్రాంతాలపై నిరంతర నిఘా కొనసాగుతోందని, అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ప్రజలు అటవీ సంరక్షణకు సహకరించాలని ఆమె కోరారు.

# ప్రభుత్వ భూమా..? హెచ్ఎండిఏ స్థలమా..?

**బొంగులూరులో భూ వ్యవహారం గుట్టుగా మారింది!**

**పెన్ పవర్,** శంషాబాద్ జోన్ ఆదిభట్ల సర్కిల్ పరిధిలోని బొంగులూరు ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని విలువైన భూమి వ్యవహారం ఇప్పుడు స్థానికంగా హాట్‌టాపిక్‌గా మారింది. కోట్ల రూపాయల విలువ చేసే ఈ స్థలం ప్రభుత్వానికి చెందిందా..? లేక హెచ్ఎండిఏ పరిధిలోని భూమా..? అన్న విషయంలో సంబంధిత అధికారులకే స్పష్టత లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. స్థానికుల ఆరోపణల ప్రకారం.. వివాదాస్పదంగా మారిన ఆ భూమి గుండా ఇప్పటికే రహదారి ఏర్పాటు చేసి, కొన్ని ప్రైవేట్ విద్యాసంస్థలు, హోటళ్లు తమ కార్యకలాపాలను నిరభ్యంతరంగా కొనసాగిస్తున్నాయి. రోజూ వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నప్పటికీ.. ఆ రహదారి ఏర్పాటు ఎలా జరిగింది..? ఎవరికి అనుమతులు ఇచ్చారు..? అనే ప్రశ్నలకు మాత్రం సమాధానం కనిపించడం లేదు. ఈ అంశాన్ని స్థానికులు మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. "భూమి ప్రభుత్వానిదా..? హెచ్ఎండిఏదా..? అన్నది రికార్డులు పరిశీలించిన తర్వాతే చెప్పగలం" అనే సమాధానం రావడం మరింత సంచలనంగా మారింది. భూమి యాజమాన్యంపై అధికారులకే క్లారిటీ లేకపోవడం ప్రజలను ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఇదే పరిస్థితిని ఆసరాగా చేసుకుని కొందరు ప్రభావశీలులు భూమిని క్రమంగా ఆక్రమిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా విలువైన ప్రాంతాల్లో భూములపై స్పష్టత లేకపోవడమే అక్రమాలకు కారణమవుతోందని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, హెచ్ఎండిఏ, జిహెచ్ఎంసి శాఖలు సంయుక్త సర్వే నిర్వహించి భూమి అసలు యాజమాన్యంపై పూర్తి వివరాలు వెల్లడించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ ఆక్రమణలు జరిగి ఉంటే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ భూమి విషయంలో అధికారులు ఏం తెలుస్తారో! చూద్దాం..!



# విద్యార్థిని మృతిపై విచారణ కమిటీ నియమించిన కలెక్టర్....

హైదరాబాద్ పెన్ పవర్:

గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం మృతి చెందిన విద్యార్థిని ఘటనపై స్వతంత్ర విచారణ కమిటీని నియమించినట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.
ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఇందు (17) కడుపునొప్పితో బాధపడుతూ ఉండడంతో కుటుంబ సభ్యులు శుక్రవారం గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు ఆమెను పరీక్షించి అపెండిసైటిస్ గా పేర్కొంటూ శనివారం ఆపరేషన్ చేసేందుకు గదిలోకి తీసుకెళ్లగా డాక్టర్ల నిర్లక్ష్యంతోనే మృతి చెందిందని ఆరోపిస్తూ ఇందు కుటుంబ సభ్యులు ఆందోళనలు, ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో నిజా నిజాలు తెలుసుకునేందుకు కలెక్టర్ ఆరుగురు సభ్యులతో కూడిన స్వతంత్ర విచారణ కమిటీని నియమిస్తూ ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. మృతురాలికి సంబంధించిన కేసు షీట్, ట్రీట్మెంట్ నోట్స్, లేబోరేటరీ రిపోర్ట్స్, తదితర పరిశీలించి సమగ్రంగా విచారణ చేయాల్సిందిగా కలెక్టర్ సభ్యులను ఆదేశించారు. ఆసుపత్రి పర్యవేక్షకులు, సంబంధిత వైద్యాధికారులు విచారణకు పూర్తి సహకారం కమిటీ సభ్యులకు అందించాలన్నారు. కమిటీ సభ్యులకు సహకరించకుంటే సంబంధిత అధికారులపై నిబంధనల ప్రకారం తీవ్రమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కమిటీ విచారణ అనంతరం వచ్చిన నివేదిక ఆధారంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.





## సైబర్ ఖాతాల బాధితులకు భారీ ఊరట

-3 పేజి తరువాయి

అధికారులు దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఐ4సీ రంగంలోకి దిగింది. ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేసే అవకాశం కల్పించనుంది. ఏ కారణంతో తమ ఖాతా స్తంభింపజేశారో బాధితుడు ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. అంతేకాదు.. తమ ఖాతాలోకి ఎవరి నుంచి డబ్బు బదిలీ అయింది.. కారణాలేంటి.. ఆ వ్యక్తితో ఉన్న లావాదేవీల వంటి వాటికి సంబంధించిన ధ్రువీకరణపత్రాలు కూడా ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయవచ్చు. అధికారులు వీటన్నింటినీ పరిశీలించి, నిజంగానే సైబర్ నేరాలతో సంబంధం లేదని నిర్ధారిస్తే వెంటనే ఖాతా పునరుద్ధరిస్తారు. ప్రస్తుతం ఈ సదుపాయం ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి రానుందని సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు చెబుతున్నారు.

## రాజిరెడ్డి అభినందన సభలో మాట్లాడుతున్న మహేశ్‌కుమార్‌గౌడ్

-3 పేజి తరువాయి

సాధిస్తాం. సింగరేణి, జలమండలి వంటి సంస్థలను భారాస నాయకులు తమ గుప్పిట్లో పెట్టుకుని కార్మికులను ఇబ్బందులకు గురిచేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో కార్మికులు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకున్నారు. రానున్న రోజుల్లో కార్మిక సంక్షేమం కోసం మా ప్రభుత్వం మరింత చిత్తశుద్ధితో పనిచేస్తుంది" అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు చంద్రశేఖర్, నాగన్న గౌడ్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన...



హైదరాబాద్ పెన్ పవర్:

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని వేద నగర్‌లో.
దయానంద విద్యా సమితి మరియు డీ.వీ.ఎం అల్యూమిని సొసైటీ ఆధ్వర్యంలో. కర్నూలుకు చెందిన మెడికవర్ హాస్పి టల్ వారి సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్.సరయు రెడ్డి (ఎంబీబీఎస్,ఎండీ, కన్సల్టెంట్ జనరల్ మెడిసిన్),డాక్టర్ కె. సింధూర(పీడియా ట్రీషియన్),డాక్టర్ ఎస్.శశికిరణ్ (ఈఎన్‌టీ స్పెషలిస్ట్),డాక్టర్ కె. వినోద్ ఆచారి (ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్) పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.శిబిరంలో రోగులకు ఈసీజీ,షుగర్ పరీక్షలు,టూ-డీ ఎకోతో పాటు ఇతర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించి,ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందజేశారు.ఈ సందర్భంగా దయానంద విద్యా మందిర్ కరస్పాం డెంట్ పుట్ట శ్రీనివాస్ ఆర్య మాట్లా డుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబా టులో ఉండాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషకరమన్నారు.
కార్యక్రమంలో హరినాథ్ రెడ్డి, హరిచరణ్, సత్యకుమార్, వరలక్ష్మి, అనిత, మహేశ్వరి, సుజాత, తారాబాయి తదితరులు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన




హైదరాబాద్ పెన్ పవర్:

జోగులాంబ గద్వాల జిల్లా గద్వాల పట్టణంలోని వేద నగర్‌లో దయానంద విద్యా సమితి మరియు డీ.వీ.ఎం అల్యూమిని సొసైటీ ఆధ్వర్యంలో, కర్నూలుకు చెందిన మెడికవర్ హాస్పిటల్ వారి సహకారంతో ఆదివారం ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు.
ఈ వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ ఎస్. సరయు రెడ్డి (ఎంబీబీఎస్, ఎండీ, కన్సల్టెంట్ జనరల్ మెడిసిన్), డాక్టర్ కె. సింధూర (పీడియాట్రీషియన్), డాక్టర్ ఎస్. శశికిరణ్ (ఈఎన్‌టీ స్పెషలిస్ట్), డాక్టర్ కె. వినోద్ ఆచారి (ఇంటర్వెన్షనల్ పల్మనాలజిస్ట్) పాల్గొని ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించారు.
శిబిరంలో రోగులకు ఈసీజీ, షుగర్ పరీక్షలు, టూ-డీ ఎకోతో పాటు ఇతర వైద్య పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. అనంతరం అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. వివిధ ఆరోగ్య సమస్యలపై వైద్యులు ప్రజలకు అవగాహన కల్పించి, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సూచనలు అందజేశారు.
ఈ సందర్భంగా దయానంద విద్యా మందిర్ కరస్పాండెంట్ పుట్ట శ్రీనివాస్ ఆర్య మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడం సంతోషకరమన్నారు.

# బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీల హక్కుల సాధనకై ఐక్య పోరాటం చేద్దాం

**సిహెచ్ అవిలయ్య తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర అధ్యక్షులు**

హైదరాబాద్ పెన్ పవర్:





గ్రేటర్ హైదరాబాద్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక బాలాజీ నగర్ చౌరస్తాలో అంబేద్కర్ మహనీయులకు భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో 97వ జ్ఞానమాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు. సిహెచ్ అవిలయ్య హాజరై అంబేద్కర్ మహనీయులకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదుపరి మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడు కొందరు వాడు కాదు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం బీసీ ,ఎస్సీ ,ఎస్టీ, మైనారిటీలు ఏకం కావాలి, ఐక్య పోరాటాలు చేయాలి. అంతేకాకుండా చదువు సంపద సామాజిక అభివృద్ధి కోసం పోరాడుతున్న భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఉచిత విద్య ఉచిత వైద్యం ఉపాధి అవకాశాలు కోసం , ప్రైవేట్ యాజమాన్య సంస్థలలో రిజర్వేషన్ల ప్రక్రియ ద్వారానే సామాజిక న్యాయం సిద్ధిస్తుందన్న నమ్మకం ఉంది అన్నారు,చరిత్ర.తెలియనివాడు చరిత్రను సృష్టించలేడు మన ముత్తాతలు తాతలు తండ్రులు పడిన శ్రమ ఫలితాలను మనం గుర్తు తెచ్చుకుందాం,ఎందరో మహనీయులు పడిన శ్రమ, పోరాట ఫలితమే నేడు హక్కులు ఆత్మగౌరవంతో తెల్లని వస్త్రాలను ధరించి వందల కోట్లు సంపాదిస్తు, రాజ్యాంగ రీత్యా పదవులు ఉద్యోగం చేస్తున్నా వారందరికీ కృతజ్ఞతలు,మనం ఈ విధంగా ఉండడానికి కొంతమంది మహనీయుల పోరాట ఫలితం ,గౌతమ బుద్ధుని సామ్యవాదం,జ్యోతిరావు పూలే అక్షరాయుధం,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కలం నుండి జాలువారిన రాజ్యాంగం ద్వారా బీసీ,ఎస్సీ,ఎస్టీ మైనారిటీ వికలాంగుల అభివృద్ధి ఆత్మగౌరవం దక్కింది, మహిళా ఆత్మ గౌరవం దక్కింది,, కానీ ఈరోజు మన పరిస్థితి ఏమిటి .సౌకర్యాలు రాగానే మూలాలను.మరిచిపోతున్నాం,! కుర్చీ రాగానే; ఆ కుర్చీని ప్రసాదించిన మహనీయులను విస్మరిస్తున్నాం! కృతజ్ఞతలు లేని సమాజం ఎక్కువ కాలం స్వేచ్ఛగా ఉండదు,అందుకనే అగ్రవర్ణాలు అహంకార ధోరణితో మళ్ళీ కార్మిక కొత్త చట్టాలతో బానిసత్వం లోకి నెట్టుతున్నారు.మళ్లీ బానిసత్వం రాబోతుంది. ఎందరో మహానుభావులు త్యాగం చేస్తేనే నేడు మనం వారికి కృతజ్ఞత కలిగి ఉన్నాము,హక్కులను కాపాడుకుంటూనే సామాజిక బాధ్యతలను గుర్తించుకుందాం, ఉద్యోగం, వ్యాపారం, కేవలం మీ కుటుంబం కోసమే కాదు. మిమ్మల్ని ఈ స్థాయికి తీసుకొచ్చిన సమాజం కోసం మన అందరం కృతజ్ఞత కలిగి ఉందాం అని భారత రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సమితి నిర్వాహకులు మహంకాళి భిక్షు కోరారు, ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు కొయ్యడ వెంకటేష్, బాబు జగ్జీవన్ రావు కమిటీ అధ్యక్షులు గడిపే సునీల్, కార్యవర్గం గడ్డం గిరి, నరేందర్, అరుణ్,ఆంజనేయులు, మహేష్, కార్మికులు,కొయ్యడ అయిలయ్య,రాములు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు




# గద్వాల జిల్లా ఆసుపత్రి ఎదుట ఉద్రిక్తత, పోలీసుల బలవంతపు అరెస్టులు,...



హైదరాబాద్ పెన్ పవర్:

జోగులాంబ గద్వాల జిల్లా ప్రభుత్వ హాస్పిటల్ లో
వైద్యుల నిర్లక్ష్యంతోనే ఇందు ప్రాణాలు పోయాయని ఆరోపిస్తూ ఆదివారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న రోడ్డుపై కుటుంబ సభ్యులు రోడ్డుపైనే పడి విలపిస్తూ రోదించడం అక్కడ ఉన్న వారందరినీ కంటతడి పెట్టించింది.
మా బిడ్డ ప్రాణాలు పోయాయి..మాకు న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు"అంటూ మృతురాలి తల్లిదండ్రులు రోదించారు.దీంతో పోలీసులు రంగంలోకి ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ,వారు వినకపోవడంతో పోలీసులు ధర్నా చేస్తున్న వారిని బలవంతంగా రోడ్డుపై నుంచి ఈడ్చుకెళ్లి వాహనాల్లోకి ఎక్కించారు.ఈ క్రమంలో పోలీసులకు, మృతురాలి బంధువులకు మధ్య తీవ్ర తోపులాట జరిగి ఆసుపత్రి పరిసర ప్రాంతాలు రణరంగంగా మారాయి.

# అండర్ 18 రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలలో, మెదక్ జిల్లా బాలికలకు మూడవ స్థానం,

- కోచ్ గణేష్, వెల్లడి




హైదరాబాద్ పెన్ పవర్: 6 తేదీల్లో ఝదేరా మండలం కేంద్రంలోని ఆక్సిజన్ యూనివర్సిటిలో జరిగిన అండర్ 18 బాలబాలికల రగ్బీ పోటీలలో తెలంగాణ జిల్లాలోని 18 జిల్లాల నుంచి క్రీడాకారులు క్రీడాకారిణిలు పాల్గొనగా మెదక్ జిల్లా బాలికలు మంచి ప్రతిభ చూపి మూడో స్థానం కైవసం చేసుకొని కాంస్య పథకం సాధించారని కోచ్ కర్ణం గణేష్ రవి కుమార్ తెలిపారు.మెదక్ జిల్లా టీం లో నవ్యశ్రీ,రోజా, అంజలి, సోనా,అఖిల,షారిభా,గాయత్రి,దివ్య, వర్షశ్రీ,ఎస్తేర్ రాణి, సుప్రియ,వంద నా పాల్గొన్నారు.వీరు మంచి ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి లో కాంస్య పతకం సాధించడం పట్ల మెదక్ జిల్లా రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మల్లేశ్వరి, పీడీ లు శారద, రంగీలా, జయశీల తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

# గద్వాల ప్రభుత్వ ఆసుపత్రిలోమృతి చెందిన బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి....





**పెన్ పవర్,** జోగులాంబ గద్వాల జిల్లా బాలిక మృతి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్నా

నిన్న రాత్రి ఎర్రవల్లికి చెందిన విద్యార్థిని ఇందు శుక్రవారం సాయంత్రం కడుపునొప్పి రావడంతో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే వైద్యులు నిర్లక్ష్యంతో ఇందు మృతి చెందింది. నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి న్యాయం చేయాలంటూ కుటుంబ సభ్యులతో కలిసి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కలిసి,రోడ్డుపై ధర్నా చేశారు...

# ఏ ఎస్ ఆర్ కాలనీలో జలకం రత్తమ్మకి ఘన నివాళి.



**పెన్ పవర్,** అల్లూరి సీతారామరాజు కాలనీలోని ఆదివాసీ కుల పెద్ద జలకం రత్తమ్మ భౌతికకాయాన్ని ఆదివాసీ నాయకులు సందర్శించి ఘనంగా నివాళులర్పించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, 1988లో అల్లూరి సీతారామరాజు కాలనీ సాధన కోసం రత్తమ్మ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అలాగే కొత్త మార్కెట్‌లో నిర్మించిన షాపులను ఆదివాసీలకు కేటాయించే విషయంలో ఆమె విశేష కృషి చేశారని పేర్కొన్నారు. కాలనీలో నిర్వహించే సమ్మక్క--సారలమ్మ జాతర ఏర్పాట్లు, నిర్వహణలోనూ ఆమె ఎప్పుడూ ముందుండి సేవలందించేవారని కొనియాడారు. ఆదివాసీ సమాజ అభివృద్ధి కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.

అనంతరం నాయకులు రత్తమ్మ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ పూనెం కృష్ణ, కుంజా ధర్మారావు, మానె రామకృష్ణ, పూనెం వీరభద్రం, గుండి శరత్, జగ్గా పుల్లయ్య, జగ్గా కుమారి, సున్నం భూలక్ష్మి, కోర్సా చినబాబు దొర, కుంజా శ్రీను, కుంజా సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మున్న మొగాడు నాటకాన్ని విజయవంతం చేయగలరు

**జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బచ్చలకూరి కృష్ణ ప్రసాద్**

**పెన్ పవర్,** మండల పరిధిలో ఉన్న కల్మలచెరువు గ్రామంలో కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తమ్ పద్మావతి రెడ్డి ఎమ్మెల్యే కోదాడ బచ్చలకూరి మట్టయ్య ఎక్స్ జెడ్పిటిసి గరిడేపల్లి ఆశీస్సులతో బచ్చలకూరి కృష్ణప్రసాద్ సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి గారి ఆధ్వర్యంలో ప్రొడక్షన్ నెంబర్ వన్ ఏబి స్టార్స్ నాట్యకళా మండలి వారి ప్రప్రథమ కానుకగా దమ్మున్న మాగాడు సాంఘీక నాటకం మన కల్మలచేరువు గ్రామంలో ప్రదర్శించబడును కావున ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనిఈ యొక్క నాటక ప్రదర్శనను తిలకించి ఆనందించగలరని మా యొక్క మనవి దీ స్టార్స్ నాట్యకళా మండలి కల్మలచేరువు గ్రామం గరిడేపల్లి మండల ఈ కార్యక్రమాన్ని గ్రామ ప్రజలందరూ పరిసర ప్రాంత ప్రజలు తిలకించి విజయవంతం చేయగలరని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి బచ్చలకూరి కృష్ణ ప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు



# పాలకుల కుటిల బుద్ధికి, ద్వంద వైఖరికి నిదర్శనం.

**ఈ అక్రమ అరెస్టులను ఖండించండి.**
**బి ఆర్ యస్ పార్టీ జిల్లా నాయకులు**



**పెన్ పవర్,** హాస్పిటల్ వైద్యుల నిర్లక్ష్యంతోనే పేదింటి నీట్ విద్యార్థిని ఇందు ప్రాణాలు పోయాయని ఆరోపిస్తూ ఆదివారం గద్వాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట ఉన్న రోడ్డుపై కుటుంబ సభ్యులు రోడ్డు పైన నిరసన వ్యక్తం చేస్తుంటే వారికి మద్దతుగా బి ఆర్ యస్ పార్టీగా మరియు అఖిలపక్షం ఆధ్వర్యంలో బాధ్యత కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు ఇక్కడి నుంచి కదిలేది లేదు" అంటూ మృతురాలి తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులతో నిరసనగా దిగడంతో పోలీసులు రంగంలోకి ప్రవేశించి ఆందోళనకారులను బలవంతంగా రోడ్డుపై నుంచి ఈడ్చుకెళ్లి వాహనాల్లోకి ఎక్కించి అక్రమంగా అరెస్టు చేసి ధరూర్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.

జోగులాంబ గద్వాల జిల్లా ఆసుపత్రిలో ఆపరేషన్ వికటించి విద్యార్థిని మృతిచెందిన విషాదకర ఘటన చోటు చేసుకుంది.మృతికి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆరోపిస్తూ కుటుంబసభ్యులు,బంధువులు,గ్రామస్థులు శనివారం రాత్రి ఆసుపత్రి ఎదుట ఆందోళన చేపట్టారు.

ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన విద్యార్థిని ఇందు(17) కడు పునొప్పితో బాధపడుతుం డటంతో జిల్లా ఆసుపత్రికి శుక్రవారం రాత్రి తీసుకు వచ్చారు.పరీక్షల అనంతరం వైద్యులు అపెండిసైటిస్ అని నిర్ధారించి శనివారం మధ్యాహ్నం 2 గంటల ప్రాంతంలో ఆపరేషన్ కోసం గదిలోకి తీసుకుని వెళ్లారు.సాయంత్రం వరకు ఆపరేషన్కు సంబంధించిన సమాచారం ఇవ్వలేదు.దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనతో బాలిక ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీయగా తొలుత సీరియస్ గా ఉందని చెప్పి,సాయంత్రం 6.30 ప్రాంతంలో మృతి చెందిందని తెలపడం వెనుక హాస్పిటల్ వైద్యులు కుట్ర దాగుందిన్నారు.

# ఉత్సాహంగా ఫిట్ ఇండియా సండేస్ అన్ సైక్లింగ్



ర్యాలీ ని ప్రారంభించిన రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రతాప్ శుక్ల

**పెన్ పవర్,** ప్రపంచ సైకిల్ దినోత్సవం సందర్భంగా ఫిట్ ఇండియా సండేస్ అన్ సైక్లింగ్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో గచ్చిబౌలి స్టేడియం వేదికగా నిర్వహించిన సైకిల్ ర్యాలీకి నగరంలోని సైక్లిస్టుల నుండి అద్భుత స్పందన లభించింది.

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

రాష్ట్ర మంత్రులు శ్రీధర్ బాబు వాకిటి శ్రీహరి రాష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారులు ఏపీ జితేందర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ముఖ్య కార్యదర్శి జయష్ రంజన్ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి, ఎండి డాక్టర్ సోనీ బాలదేవి తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ కార్యదర్శి మల్లారెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రంలో విస్తృతస్థాయిలో నిర్వహిస్తున్నరని, రాష్ట్రంలో అద్భుతమైన క్రీడా ప్రతిభ ఉందని గవర్నర్ శ్రీ శివప్రసాద్ అన్నారు. విస్తృత స్థాయిలో వివిధ క్రీడా కార్యక్రమాలు నిర్వహిస్తూ క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ క్రీడా శాఖను ఆయన అభినందించారు.

మంత్రులు శ్రీధర్ బాబు వాకిటి శ్రీహరి క్రీడల సలహా దారులు ఏపీ జితేందర్ రెడ్డి చైర్మన్ శివసేనా రెడ్డి లో ముందు వరుసలో ఉండి సైకిల్ తొక్కుతూ క్రీడాకారులను ఉత్సాహపరిచారు. క్రీడల్లో ప్రజలు భాగస్వామ్యం అయ్యే విధంగాతెలంగాణ క్రీడా శాఖ అనేక క్రీడా కార్యక్రమాలను దిగ్విజయంగా నిర్వహిస్తున్నందుకు మంత్రులు అభినందనలు తెలిపారు.

గచ్చిబౌలి స్టేడియం ప్రాక్టీస్ గ్రౌండ్..ప్రధాన ద్వారం నుంచి ప్రారంభమైన ఈ సైక్లింగ్ ర్యాలీ ఐఐఐటీ జంక్షన్, గచ్చిబౌలి ఫ్లైఓవర్, పిస్తా హౌస్ జంక్షన్, బిట్స్, కేబుల్ బ్రిడ్జ్, మాదాపూర్, భారతీయ విద్యాభవన్ సెంటర్ రోడ్, బయోడైవర్సిటీ రోడ్ మీదుగా ప్రయాణించి తిరిగి గచ్చిబౌలి స్టేడియానికి చేరుకుంది

ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబరాబాద్ పోలీస్ కమిషనర్ రమేష్ రెడ్డి స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు కోచులు వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సైక్లింగ్ అసోసియేషన్లు సైకిల్ యువ క్రీడాకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న ప్రతి సైకిలిస్టుకు తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరపున సర్టిఫికెట్, మెమెంటోలు అందజేశారు.

# పద్మావతి హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం.



**పెన్ పవర్,** భద్రాచలం పట్టణంలో యూబీ రోడ్డు లో గల (పాత ఆయుష్ నర్సింగ్ హోమ్ డాక్టర్ జయరాం రెడ్డి హాస్పిటల్) నూతన హంగులతో అత్యాధునిక వసతులతో ప్రారంభించిన డాక్టర్ నరసింహారెడ్డి సీఈవో ఆహ్వానం మేరకు నూతన ప్రారంభోత్సవ కార్యమము వెళ్లిన సందర్భంగా

గాదె మాధవ రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి నాలుగు రాష్ట్రాల బోర్డర్ లో ఉన్న ప్రాంతం ఆధ్యాత్మిక ప్రాంతం ఏజెన్సీ ప్రాంతం ఇటువంటి ప్రాంతంలో అత్యాధునిక వసతులతో మెరుగైన వైద్య బృందంతో నూతన పద్మావతి హాస్పిటల్‌లి ని ప్రారంభించడం ఎంతో సంతోషకరమని వారికి శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో పేద బడుగు బలహీన వర్గాల వారికి

మీరు ఒక ఆశాజ్యోతి గా ఉండాలని అభినందిస్తూ ఆశీర్వదిస్తూ డాక్టర్ నరసింహారెడ్డి దంపతులని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ సామాజికవేత్త గాదె మాధవ రెడ్డి.

# ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి : జిల్లా కలెక్టర్ అంకిత్.




**పెన్ పవర్,** సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ అంకిత్ తెలిపారు. ప్రజలు తమ తమ సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వక ఫిర్యాదులను సమర్పించాలని సూచించారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి కార్యక్రమం ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖాధికారులు ప్రజల నుండి అందిన ఫిర్యాదులను వెంటనే స్వీకరించి, తగిన చర్యలు తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

అదేవిధంగా జిల్లా ప్రజల సౌకర్యార్థం సబ్ కలెక్టర్ భద్రాచలం కార్యాలయంలో, మరియు ఆర్డీవో కార్యాలయం కొత్తగూడెంలో ప్రజావాణి నిర్వహించబడుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# మక్కరాజ్ పేట్ పదవ తరగతి, 2010-11 పూర్వ విద్యార్థుల సమ్మేళనం,



**పెన్ పవర్,** చేగుంట మండలం మక్కరాజ్ పేట్ హై స్కూల్ 2010-2011 పదవ తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఈ సమ్మేళనానికి పూర్వ ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్ శౌరి, చల్లా లక్ష్మణ్, జనార్దన్ రెడ్డి, శ్రీధర్ పాల్గొని, పూర్వ విద్యార్థులతో అప్పటి మధుర జ్ఞాపకాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ ఉన్నప్పుడే, వారు ఉన్నత స్థాయిలో ఉంటారని, జాతీయ భావాన్ని దేశభక్తిని కలిగి ఉండి, అ భావాలను భవిష్యత్ తరాల కూడా అందించాలని, మత్తు పదార్థాలను దూరంగా ఉండాలి అని వారన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

# బిజెపి రాష్ట్ర అధ్యక్షులు కలిసిన మండల పార్టీ అధ్యక్షులు




బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్

**పెన్ పవర్,** తెలంగాణ రాష్ట్రభారతీయ జనతా పార్టీ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ అభియాన్ కార్యక్రమంలో భాగంగా సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం బిజెపి పార్టీ అధ్యక్షులు రమావత్ నరి నాయక్ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ను మర్యాదపూర్వకంగాకలిసి నారు మండలంలో పార్టీ పరిస్థితులను వారికి వివరించి పార్టీ అభివృద్ధి కొరకు సహకరించాలని రానున్న రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీ మరింత బలపడుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సారధ్యంలో భారతదేశంలో ఉన్న అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని ప్రజలందరూ రావాలి మోడీ కావాలి మోడీ అనే నినాదంతో ఉన్నారు అని వారు అన్నారు

# కష్టకాలంలో అండగా నిలిచిన 2009-10 బ్యాచ్ మిత్రులు..!

**పెన్ పవర్,** రోడ్డు ప్రమాదంలో భర్తను కోల్పోయిన రేగు మాధవి కుటుంబానికి రూ.56,116 ఆర్థిక సాయం

పదవ తరగతి మిత్రురాలు రేగు మాధవి భర్త ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న 2009-10 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు మానవత్వాన్ని చాటుతూ ఆమె కుటుంబానికి రూ.56,116/- ఆర్థిక సహాయాన్ని అందించారు.

“స్నేహం అంటే కేవలం కలిసి చదవడం కాదు... కష్టకాలంలో తోడుగా నిలవడం కూడా” అని నిరూపిస్తూ, తమ సహాధ్యాయిని కుటుంబానికి ధైర్యం, భరోసా కల్పించారు.

ఈ సందర్భంగా మాధవి కుటుంబ సభ్యులు సహాయం చేసిన ప్రతి మిత్రునికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, వారి సహకారం జీవితాంతం మరువలేమని తెలిపారు.కష్టంలో చేయూతనిచ్చిన మిత్రులు... స్నేహబంధానికి నిలువెత్తు నిదర్శనం! ఈ కార్యక్రమంలో మిత్రులు మల్లం నవీన్, బత్తిని ప్రదీప్,మక్తల అనిల్,తవిటి రాజు కొంగరీ విద్యాసాగర్,సూరారం శ్రీకాంత్,జిట్ట నాగరాజు,బొడ్డు ప్రభాకర్,సుల్తాన్ సరిత,బొక్క హేమలత,రేగు మమత, తదితరులు పాల్గొన్నారు.



# డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేయాలి: మంత్రి తుమ్మల



**హైదరాబాద్ పెన్ పవర్:** పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా విద్యుత్ రంగంలో మౌలిక వసతులను నిరంతరం విస్తరిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి ఆదివారం ఖమ్మం నగరంలోని పాకబండ వద్ద నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ (ఎన్‌పీడీసీఎల్) ఆధ్వర్యంలో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యుత్ ఉపకేంద్రంలోని కంట్రోల్ రూమ్, ఆధునిక పరికరాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రికి అధికారులు సాంకేతిక వివరాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ... ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఈ ఉపకేంద్రాన్ని నిర్మించడం జరిగిందని, కంట్రోల్ రూమ్ నుంచే నిర్వహించే విధంగా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గతంతో పోలిస్తే ఖమ్మం జిల్లాలో విద్యుత్ డిమాండ్ గణనీయంగా పెరిగినప్పటికీ వ్యవసాయం, పరిశ్రమలు, గృహ అవసరాలు సహా అన్ని రంగాలకు ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తున్నామని పేర్కొన్నారు.

**ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం..**

2023లో రాష్ట్ర పీక్ డిమాండ్ 15 వేల మెగావాట్లు ఉండగా ప్రస్తుతం 18,548 మెగావాట్లకు పెరిగిందన్నారు. మూసీ పునరుజ్జీవనం, ఫ్యూచర్ సిటీ, పరిశ్రమలు, ఫార్మాసిటీ, డేటా సెంటర్లు, వ్యవసాయ రంగ విస్తరణ వంటి కారణాలతో భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు మరింత పెరుగుతాయని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం గ్రీన్ ఎనర్జీ రంగంపై ప్రత్యేక దృష్టి సారించి 2030 నాటికి 20 వేల మెగావాట్ల పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలోని 85 గ్రామాలను పూర్తిస్థాయి సోలార్ గ్రామాలుగా అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని, బోనకల్ మండలంలో సోలార్ ఆధారిత విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. గిరిజనుల భూముల సాగుదారులకు ఇందిరా గిరి జల వికాస పథకం క్రింద సుమారు 6 లక్షల ఎకరాలకు సోలార్ పంపుసెట్ల ఏర్పాటు కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా విద్యుత్ రంగాన్ని బలోపేతం చేస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల్లో సుమారు 3,500 మెగావాట్ల మేర డిమాండ్ పెరిగినా రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ కోతలు విధించలేదన్నారు. దేశవ్యాప్తంగా విద్యుత్ కొరత పరిస్థితులు ఉన్నప్పటికీ తెలంగాణలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా కొనసాగుతోందని పేర్కొన్నారు.

**ఉచిత విద్యుత్‌పై జరుగుతున్న దుష్ప్రచారాలను..**

ఖమ్మం నగరం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో అవసరమైన మేరకు కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. స్థానిక అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు పంపితే వెంటనే పరిశీలించి మంజూరు చేస్తామని చెప్పారు. రైతులకు నాణ్యమైన ఉచిత విద్యుత్ సరఫరా కొనసాగుతుందని, రాష్ట్రంలోని 30 లక్షల వ్యవసాయ పంపుసెట్లకు ప్రభుత్వం ప్రతి నెల 1150 కోట్ల భారీ మొత్తంలో సబ్సిడీ అందిస్తోందన్నారు. రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక రైతు డిస్కం ఏర్పాటు దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఉచిత విద్యుత్‌పై జరుగుతున్న దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దని సూచించారు. గ్రామాల్లో విద్యుత్ వైర్లు, స్తంభాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి, ప్రమాదాలకు ఆస్కారం లేకుండా లూజ్ వైర్లను వెంటనే బిగించే చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యుత్ శాఖ కార్మికుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని, దేశంలో ఎక్కడా లేనివిధంగా కోటి రూపాయల ప్రమాద బీమా కల్పించామని తెలిపారు.

**ప్రభుత్వ ఆధీనంలో ఖాళీగా ఉన్న భూముల్లో..**

అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... ఖమ్మం నగరం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరిన్ని ఉపకేంద్రాలు, ట్రాన్స్‌మిషన్ లైన్లు, డిస్ట్రిబ్యూషన్ వ్యవస్థలను బలోపేతం చేయాలని అధికారులను సూచించారు. అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాల తరలింపును వేగవంతం చేయాలని ఆదేశించారు. రోడ్లు, భవనాలు, విద్యుత్, మున్సిపల్, నీటిపారుదల శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తే అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తవుతాయని తెలిపారు. ప్రభుత్వ ఆధీనంలో ఖాళీగా ఉన్న భూముల్లో సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటుపై కార్యాచరణ రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస్ రెడ్డి, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సుడా చైర్మన్ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహమ్మద్ ఖాదర్ బాబా, ఎన్పిడిసియల్ ఎస్ఈ శ్రీనివాస చారి, మాజీ మేయర్ పూనుకొల్లు నీరజ, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల వద్దకే క్యాన్సర్ వైద్య సేవలు : ఎంపీ మాధవనేని రఘునందన్ రావు

**హైదరాబాద్ పెన్ పవర్:** శిశిర హాస్పిటల్ వారి సహకారంతో పేదల వద్దకే క్యాన్సర్ వైద్యసేవలను తీసుకురావడం జరుగుతుందని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు అన్నారు. ఆదివారం దుబ్బాక 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిలో బీడీఎల్ సౌజన్యంతో రూ.1 కోటి రూపాయలతో శిశిర హాస్పిటల్ సహకారంతో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్ బస్సును దుబ్బాక మున్సిపల్ చైర్పర్సన్ శ్రీరామ్ సంగీతతో కలిసి ఆయన ప్రారంభించారు. ఆదివారం దుబ్బాక వంద పడకల ఆస్పత్రిలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించి 12 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా శిశిర హాస్పిటల్ వారి సహకారంతో మొదటగా దుబ్బాక వంద పడకల ఆసుపత్రిలో ఉచితంగా క్యాన్సర్, స్వరైకల్ క్యాన్సర్ స్క్రీనింగ్ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుత సమాజంలో క్యాన్సర్ మహమ్మారి చాప కింద నీరులా విస్తరిస్తుందని, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు క్యాన్సర్ పై అవగాహన లేక చివరి దశలో క్యాన్సర్ను గుర్తించడం వల్ల వారి ప్రాణాలను కాపాడలేక పోతున్నారని మెదక్ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. క్యాన్సర్ను ప్రాథమిక దశలోనే గుర్తిస్తే, చికిత్స తేలికవుతుందని, క్యాన్సర్ పై మహిళలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించేందుకే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల బస్సును ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం మహిళల్లో ఎక్కువగా రొమ్ము, గర్భాశయ క్యాన్సర్లు వస్తున్నాయని, వాటిని చివరి దశలో గుర్తించడంతో వారి ప్రాణాలను కాపాడలేక పోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడీ అధికారంలోకి వచ్చి 12 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా మెదక్ పార్లమెంటు పరిధిలోని మహిళల ఆరోగ్య పరిరక్షణకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలతో పాటు ఆసుపత్రుల్లో ఉచితంగా చికిత్స అందిస్తారన్నారు. మెదక్ పార్లమెంటు పరిధిలోని ప్రతి మండల కేంద్రంలో ప్రతివారం మహిళలందరికీ ఉచితంగా క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్యాన్సర్ నుంచి పేద ప్రజలకు విముక్తి కలగాలని అతి త్వరలోనే క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షల కోసం మరో బస్సును కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిశిర ఆసుపత్రి వైద్యులు డాక్టర్ సింధు మాధవనేని, శ్రవణ్ తేజ, ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ హేమరాజ్ సింగ్, దుబ్బాక ఎంపీడీవో భాస్కర శర్మ, బీజేపీ జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, జిల్లా దిశ కమిటీ సభ్యులు సుంకోజి ప్రవీణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బాలేష్ గౌడ్, బీజేపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ హైదరాబాద్ లో వరల్డ్ బైస్కిల్ డే వేడుకలు




**హైదరాబాద్ పెన్ పవర్:** వాహన రహిత క్యాంపస్ లక్ష్యంగా ముందుకు సాగేలా ప్రతిష్టాత్మకమైన ఐఐటీ హైదరాబాద్ చర్యలు తీసుకుంటుంది. ఇందులో భాగంగా ఆదివారం వరల్డ్ బైస్కిల్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రీడల ఫ్యాకల్టీ ఇన్చార్జి హిమాన్షు జోషి ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని కలిసి సైకిల్ తొక్కారు. ఈ వేడుకల్లో మాజీ కేంద్రమంత్రి వెంకయ్య నాయుడు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఫిట్ ఇండియా మూవ్మెంట్ లో భాగంగా ఐఐటీ హైదరాబాద్ విద్యార్థులు తమ సంపూర్ణ మద్దతును పలికారు. అయితే విద్యార్థులు శారీరకంగా దృఢంగా ఉన్నప్పుడే జీవితంలోని అన్ని ఒడిదుడుకులు దాటి ముందుకు సాగే ఆస్కారం ఉంటుందని వెంకయ్యనాయుడు అన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి జ్ఞాపికలను అందజేసి వారిని ప్రోత్సహించారు. రాబోయే రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు ముందుకు తీసుకుపోయేలా ఐఐటీ హైదరాబాద్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందని డైరెక్టర్ మూర్తి స్పష్టం చేశారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

# రాజకీయాలతీతంగా దేవాలయ అభివృద్ధికి కృషి : పెద్దమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇస్నాపూర్ మున్సిపాలిటీ పరిధి ఇస్నాపూర్ లోని పెద్దమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల సౌకర్యార్థం నూతనంగా నిర్మించ తలపెట్టిన షెడ్డు నిర్మాణ పనులకు మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ శంకుస్థాపన చేశారు. ఆలయానికి వచ్చే భక్తులు ఎండకు, వానకు పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానికులు, ఆలయ కమిటీ సభ్యులు ఈ విషయాన్ని నీలం మధు దృష్టికి తీసుకెళ్లారు. దీని పై తక్షణమే స్పందించిన ఆయన, ప్రభుత్వ నిధుల మంజూరు ప్రక్రియ కోసం వేచి చూడకుండా, భక్తుల కష్టాలను తీర్చడమే ధ్యేయంగా తన సొంత నిధులతోనే ఈ షెడ్డు నిర్మాణాన్ని చేపట్టేందుకు ఉదారంగా ముందుకొచ్చారు. ఆదివారం ఆలయ ప్రాంగణంలో కౌన్సిలర్ మల్లేశ్వరి కుమారుడు మణికంత నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న నీలం మధు, అమ్మవారికి ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం షెడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ, శంకుస్థాపన చేసి నిర్మాణ వ్యయాన్ని నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ పెద్దమ్మ తల్లి దేవాలయానికి ప్రతివారం నియోజకవర్గ నలుమూలల నుండి వేలాది మంది భక్తులు వస్తుంటారని, ముఖ్యంగా పండుగలు, జాతరల సమయంలో సరైన నీడ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. ఆధ్యాత్మిక భావన సమాజంలో శాంతిని పెంపొందిస్తుందని, అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చే భక్తులకు కనీస వసతులు కల్పించాలనే సంకల్పంతో ఈ నిర్మాణాన్ని తలపెట్టినట్లు వివరించారు. ఈ పనులను త్వరితగతిన పూర్తి చేసి, భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని, ప్రజాసేవలోనూ, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లోనూ తాను ఎల్లప్పుడూ ముందుంటానని హామీ ఇచ్చారు. భక్తుల ఇబ్బందులను గుర్తించి, రాజకీయాలకు అతీతంగా సొంత ఖర్చులతో నీడను కల్పించేందుకు ముందుకు రావడం పై ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నీలం మధును శాలువాతో ఘనంగా సన్మానించి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మల్లీశ్వరి మణికంత, కౌన్సిలర్స్ మన్నే రాఘవేంద్ర, వెంకటేష్ నాయక్, సంగన్నగారి గోపాల్, సందీప్ గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు రాఘవేంద్ర, శంకర్, సంజీవ, ఆంజనేయులు, కృష్ణ, రాజు, మున్సిపాలిటీ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, యువకులు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# కిషన్ రెడ్డి.. బరాబర్ నీ సంగతేంటో తేలుస్తా: మరోసారి సీఎం రేవంత్ వార్నింగ్



**హైదరాబాద్ పెన్ పవర్:** జీహెచ్ఎంసీని పరిపాలనా సౌలభ్యం కోసమే మూడు కార్పొరేషన్లుగా విభజించామని, ఎన్నికల్లో లబ్ధికోసమే విభజించినట్లు వస్తోన్న ఆరోపణల్లో నిజం లేదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఉప్పల్ భగాయత్ లో మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ భవనానికి శంకుస్థాపన చేసిన అనంతరం సీఎం ప్రసంగించారు. నగరంలో ప్రజలు ఏ పని కావాలన్నా ట్యాంక్ బండ్ వద్దకే వెళ్లాల్సి వస్తోందని, అంతదూరం వెళ్లి ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకే కార్పొరేషన్లను విభజించామన్నారు. మల్కాజిగిరి అభివృద్ధి కోసం ఎన్ని నిధులు కావాలన్నా ప్రభుత్వం నుంచి ఇచ్చే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఎంపీగా చేయలేని పనులన్నీ ఇప్పుడు సీఎంగా ఉండి చేసేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. తాను ఎన్నికలున్నపుడు మాత్రమే రాజకీయాలు చేస్తానని.. ఆ తర్వాత అభివృద్ధే అజెండాగా ముందుకు వెళ్తామన్నారు. మూసీ మురికి వల్లే ఉప్పల్ విలువ తగ్గిపోయిందని, దానివల్లే నల్గొండ ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాంటి మూసీని ప్రక్షాళన చేస్తామంటే.. అనేకమంది అడ్డుపడుతున్నారని దుయ్యబట్టారు.

గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్, ఢిల్లీలో యమునా రివర్ ఫ్రంట్ అభివృద్ధి చేశారని, యూపీలో గంగానదిని ప్రక్షాళన చేసినట్లు యోగి చెప్పుకున్నారని గుర్తుచేసిన సీఎం.. మూసీ ప్రక్షాళనకు మాత్రం అడ్డంకులు సృష్టిస్తున్నారని ఫైరయ్యారు. మా మోదీ నదులను ప్రక్షాళన చేశారని గొప్పగా చెప్పుకుంటున్న బీజేపీ నేతలు.. మూసీ ప్రక్షాళనపై వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారన్నారు. అలాగే ఆర్ఆర్ఆర్ ఎందుకు ఆగుతుంది? ఎవరు ఆపుతున్నారని ప్రశ్నించారు. నగరంలో 122 కిలోమీటర్ల మేర మెట్రోను పొడిగించాలని తాను కాళ్లకు బలపం కట్టుకుని ఢిల్లీకి తిరుగుతుంటే.. రాష్ట్రంలో ఉన్న కేంద్రమంత్రి మాత్రం కాలికి కట్టెకట్టుకుని మెట్రో ప్రతిపాదనలను అడ్డుకున్నారని విమర్శించారు. మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణాలపై సమాధానం చెప్పాల్సిన బాధ్యత కేంద్రమంత్రి కిషన్ రెడ్డికి లేదా అని నిలదీశారు. మెట్రో విస్తరణ లేకపోవడం వల్ల హైదరాబాద్ మెట్రో స్థానం 9కి పడిపోయిందన్నారు.

నగరంలో 1.34 కోట్లమందికి సదుపాయాలు కల్పించడం అంటే ఆషామాషీ వ్యవహారం కాదన్నారు. హయత్ నగర్ వరకూ నగర జనాభా విస్తరించి ఉందన్న విషయం అందరికీ తెలుసని, అక్కడి వరకూ మెట్రోను విస్తరించాలన్న డిమాండ్ ఉందన్నారు. జూన్ 15వ తేదీ తర్వాత.. మెట్రో విస్తరణకి అనుమతులు, ఆర్ఆర్ఆర్ కు పర్మిషన్, రాష్ట్రంలో వడ్లు కొనడం, మూసీ ప్రక్షాళనకు అనుమతులు రాకుంటే.. బరాబర్ కిషన్ రెడ్డి సంగతేంటో చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి హెచ్చరించారు. ఆ పార్టీలోనే ఉండి.. పక్క పార్టీవాళ్లకి సపోర్ట్ చేస్తారని సొంతపార్టీ వాళ్లే కిషన్ రెడ్డి గురించి చెప్తున్నారని సీఎం విమర్శించారు. బీజేపీలో ఉంటూ.. కేటీఆర్ తో మాట్లాడుతారని చెప్తున్నారన్నారు. ఎన్నికలున్నప్పుడు రాజకీయాలు చేద్దామని, మిగతా సమయంలో ప్రజా సమస్యలపై దృష్టిపెట్టి పరిష్కరించి, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేసుకుందామని కోరారు.

# మూడు దశాబ్దాల పూర్వ విద్యార్థుల - ఆత్మీయ సమ్మేళనం

**హైదరాబాద్ పెన్ పవర్:** ఒకే తరగతి గదిలో ఒకే బెంచి పై కూర్చున్న పలువురు విద్యార్థులు మూడు దశాబ్దాల తర్వాత ఒకే వేదిక పై అందరూ ఒకటయ్యారు. రంగారెడ్డి జిల్లా శంకర్ పల్లి మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1995-96 పదో తరగతి విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. వివరాల్లోకెళ్తే శంకర్ పల్లిలోని జూలకంటి కృష్ణారెడ్డి గార్డెన్లో ఆదివారం విద్యార్థులు వారికి బోధించిన ఉపాధ్యాయులను అందరూ ఒకే వేదిక పై కనిపించడంతో పండుగ వాతావరణం నెలకొంది. నాడు ఓకే తరగతి గదిలో ఒకే బెంచి పై కూర్చుని ఉపాధ్యాయుడు చెప్పే పాఠాలు విన్న విద్యార్థులంతా నేడు వివిధ రంగాల్లో వివిధ ప్రాంతాల్లో స్థిరపడి వారంతా ఒకే వేదిక పై కలుసుకున్నారు. ఒకరి బాగోగులు ఒకరు పంచుకున్నారు. విభిన్న రంగాల్లో ఉన్నత స్థానాల్లో రాణిస్తున్న తమ తోటి మిత్రులను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించుకున్నారు.



**దేశ సేవకులకు ఘన సన్మానం..**

దేశ రక్షణలో భాగస్వాములై ఆర్మీలో విశేష సేవలు అందించిన పూర్వవిద్యార్థులను ఈ సమావేశంలో సహచర మిత్రులు ఘనంగా సన్మానించారు. ఇదే బ్యాచ్ లో చదివిన బుల్కాపూర్ గ్రామానికి చెందిన పుష్పాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి కూడా గ్రామానికి చెందిన సత్యనారాయణ ఆర్మీలో విధులు నిర్వహిస్తున్నారు. దేశానికి వారు చేసిన సేవలను కొనియాడుతూ వారిని శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. అదే విధంగా విద్యా పోలీసు ప్రభుత్వ న్యాయ జర్నలిజం వ్యవసాయం రియల్ ఎస్టేట్ సినీ రంగాల్లో స్థిరపడ్డ వారి సేవలను సమావేశంలో కొనియాడారు.

**సెప్టెంబర్ 5వ తేదీన పూర్వవిద్యార్థుల ఆధ్వర్యంలో గురుపూజోత్సవం..**

టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎం.సలీం పాషా మాట్లాడుతూ రాబోయే గురుపూజోత్సవం సందర్భంగా సెప్టెంబర్ 5వ తేదీన తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించేందుకు భారీఎత్తున ఏర్పాట్లు చేయిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమానికి పూర్వ విద్యార్థులంతా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం పూర్వ విద్యార్థులతో పలు కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో 60 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. అంతకుముందు మృతి చెందిన పలువురికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

# జగన్ కి రావాల్సిన కోపం ఆయనకు వచ్చింది ?



**హైదరాబాద్ పెన్ పవర్:**వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్ కి కోపం రావాలి. సహజంగా అదే జరగాలి. కానీ ఆయనకు కాకుండా వేరే ఆయనకు కోపం వచ్చింది. అసలు జగన్ కి ఎందుకు కోపం రావాలి ఆయనకు ఎందుకు వచ్చింది ఏమిటి ఇదంతా అంటే అదంతా ఒక రాజకీయ సిత్రం మరి. ఈ నెల 2న జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హైదరాబాద్ లో తన ఇంట్లో ఒక కీలకమైన ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ ప్రెస్ మీట్ లో ఆయన ఇప్పటికి 17 ఏళ్ళ క్రితం మరణించిన వైఎస్సార్ ప్రస్తావన తెచ్చారు. ఆయన మాట మీద ఒక పోలీసు అధికారి తన వద్దకు వచ్చి తాను గానీ తన అన్న గారు చిరంజీవి కానీ రాజకీయాల్లోకి వచ్చే ఆలోచన ఉందో లేదో ఆరా తీశారు అని చెప్పారు. అంతే కాదు ప్రభుత్వం నుంచి మీకు ఒత్తిళ్ళు ఉంటాయని చెప్పారని కూడా పవన్ చెప్పారు. ఆ తరువాతనే తనకు కొన్ని రాజకీయ ఒత్తిళ్ళు కూడా మొదలయ్యాయని వాటి కారణంగానే తాను రాజకీయాల్లోకి రావడం జరిగిందని చెప్పరు. అంటే వైఎస్సార్ తన మీద కేసులు పెట్టాలని చూశారని అన్నట్లుగా పవన్ చెప్పేశారు అన్న మాట.

**వైఎస్సార్ పేరుతో పార్టీ :**

మరి ఈ విధంగా దివంగత నేత మీద తన తండ్రి మీద పవన్ చేసిన ఆరోపణలకు స్పందించాల్సింది ఆయన పేరుతో పార్టీ నడుపుతూ ఆయన రాజకీయ వారసత్వాన్ని పుచ్చుకుని ఒకసారి ముఖ్యమంత్రి అయి ఈ రోజుకీ 40 శాతం ఓటు షేర్ తో పార్టీని నడుపుతున్న వైఎస్ జగన్ కదా అని అంతా అంటున్నారు నిజమే వైఎస్సార్ ప్రస్తావన తెచ్చినపుడు జగన్ తప్పకుండా రియాక్ట్ కావాలని ఆయన అభిమానులూ అంటున్నారు. పోనీ జగన్ కాకపోయినా వైసీపీ పార్టీ అయినా రియాక్ట్ కావాలి కదా అన్న వారూ ఉన్నారు. వైసీపీలో అంబటి రాంబాబు లాంటి వైఎస్సార్ వీరాభిమానులు ఎందరో ఉన్నారు. కానీ ఎవరూ పవన్ స్పీచ్ మీద అయితే ఎక్కడా స్పందించలేదు.

పైగా తెలంగాణా వాదులు పవన్ ని కౌంటర్ చేస్తే వాటిని వైసీపీ సొంత చానల్ ప్రాజెక్ట్ చేసింది. వాటి మీదనే టీవీ డిబేట్లు పెట్టారు. మరి ఎందుకు అలా అంటే ఆలోచించాల్సిందే అంటున్నారు.

**కేవీపీ రంగంలోకి :**

అయితే ఇది జరిగిన రెండు మూడు రోజులకు కేవీపీ రామచంద్రరావు రెస్పాండ్ అయ్యారు. అది కూడా ఘాటుగానే. వైఎస్సార్ ని అనవసరంగా నిందిస్తారా అని పవన్ మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్ మీద కేసులు పెడతాను అన్న ఆ పోలీసు అధికారి ఎవరో పేరు చెప్పమని కూడా డిమాండ్ చేశారు. ఆయనకు లై డిటెక్టర్ టెస్టు చేయించాలని అన్నారు. ఒకవేళ సదరు పోలీసు అధికారి అలా చెబితే తాను వైఎస్సార్ అభిమానులు పది లక్షలు పోగు చేసి స్వచ్ఛంద సంస్థలకు విరాళంగా ఇస్తామని కూడా చెప్పారు. వైఎస్సార్ ఆనాడు ఎంతో ప్రజాదరణతో వెలిగిపోతున్నారని ఆయన సీఎం గా ఉన్నపుడు పవన్ రాజకీయాల్లోనే లేరని హీరోగా ఉన్నారని కూడా గుర్తు చేశారు.

**నీడగా ఆత్మగా తన కర్తవ్యం :**

మరి ఇంతలా కేవీపీ వైఎస్సార్ ని సపోర్ట్ చేస్తూ పవన్ కి ఒక బహిరంగ లేఖ రాసి ఆయన తోడుగా నీడగా ఆత్మగా తన కర్తవ్యం నిర్వహించారు అనుకుంటే మరి ఆయన రాజకీయ వారసులు ఏమైపోయారు అన్న ప్రశ్న జనంలోనూ వైఎస్సార్ అభిమాన జనంలోనూ వస్తోంది. వైఎస్సార్ కుమారుడూ కుమార్తె కూడా రాజకీయాల్లో ఉన్నారని కూడా గుర్తు చేస్తున్నారు మరి పవన్ అన్న మాటలు అయితే తేలిగ్గా తీసేయాల్సినవి కావు. ఒత్తిళ్ళు తెచ్చి కేసులు పెట్టాలనుకున్నారని ఆయన చేసిన తీవ్రమైన ఆరోపణలకు జవాబు ఇచ్చుకునే స్థితిలో వైఎస్సార్ అయితే లేరు, ఆయన దివంగతులు అయ్యారు. మరి ఏమైనా రియాక్ట్ కావాలంటే సొంత కుటుంబీకులే కదా అని అంటున్నారు. ఆ పని కేవీపీ చేశారు అంటే వైఎస్సార్ కి ఆత్మ బంధువు ఎవరో అర్ధమవుతోంది కదా అన్న కామెంట్స్ కూడా వినవస్తున్నాయి.

# సైకిల్ పై చలోచలో.. చంద్రబాబు వినూత్న కార్యక్రమం!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఏపీలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం మరో భారీ పొలిటికల్ క్యాంపెయిన్‌కు తెరలేపింది. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తి కావస్తున్న తరుణంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సరికొత్త వ్యూహంతో ప్రజల ముందుకు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఈ నెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటికీ కూటమి అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. కేవలం ఏసీ రూముల్లో రివ్యూలు, అసెంబ్లీలో ప్రసంగాలకే పరిమితం కాకుండా ప్రతి ఎమ్మెల్యే, ఎంపీ నేరుగా క్షేత్రస్థాయికి వెళ్లి ప్రజల గడప తొక్కాలని చంద్రబాబు కఠిన ఆదేశాలు జారీ చేశారు. అయితే ఈ సారి సీఎం చంద్రబాబు మార్క్ ప్లానింగ్ ఊహించని విధంగా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు.

**హాట్ టాపిక్ గా సీఎం కండిషన్**

ఈ క్యాంపెయిన్‌లో అత్యంత ఆసక్తికరమైన అంశం నేతలు లగ్జరీ కార్లు దిగి, ప్రజల మధ్యకు సైకిళ్లపై వెళ్లాలని చంద్రబాబు రూల్ పెట్టారు. సాధారణ సైకిల్ అయితే మరీ మంచిదని, లేదంటే ఎలక్ట్రిక్ సైకిల్ (ఈ-బైక్) వాడాలని స్పష్టం చేశారు. కేవలం నేతలకు చెప్పడమే కాదు.. తాను కూడా స్వయంగా సైకిల్ తొక్కుతూ ప్రజలను కలుస్తానని బాబు ప్రకటించడం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**అసలు వ్యూహం ఇదే!**

ఈ ఇంటింటికీ ప్రోగ్రామ్ వెనుక చంద్రబాబు రెండు ప్రధాన లక్ష్యాలను నిర్దేశించుకున్నారని చెబుతున్నారు. నేతల్లో మౌనాన్ని వీడగొట్టి ప్రజలతో మమేకమయ్యేలా చేయడం ప్రధానమంటున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన రెండేళ్లలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించకపోవడంతో ఇంటింటికి ప్రభుత్వంపై అంచనాలు ఎక్కువగా పెట్టారని అంటున్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మెజారిటీ నేతలు సైలెంట్ అయ్యారనే టాక్ ఉంది. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరినీ ప్రజల్లోకి పంపి, పార్టీ యంత్రాంగాన్ని ముందస్తుగానే ఎన్నికల మూడ్‌లోకి తీసుకువెళ్లాలనే వ్యూహం కూడా ఉందని వ్యాఖ్యానిస్తున్నారు.

మరో వైపు కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అందించిన సంక్షేమ పథకాలు, తెచ్చిన పెట్టుబడులు, నిరుద్యోగుల కోసం సృష్టిస్తున్న ఉపాధి అవకాశాలను కరపత్రాల రూపంలో ప్రతి ఇంటికీ చేరవేయాలని ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం కూడా 'గడప గడపకూ మన ప్రభుత్వం' పేరిట ఇలాంటి ప్రోగ్రామే చేపట్టింది. కానీ, అది ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదని ప్రభుత్వం భావిస్తోంది. అప్పట్లో ఎదురైన అనుభవాల నుంచి పాఠాలు నేర్చుకుంటూ ప్రజల విశ్వాసాన్ని మరింత పెరిగేలా ప్రస్తుత ప్రభుత్వం వ్యూహాత్మకంగా పావులు కదుపుతోందని అంటున్నారు.

గతంలో వైసీపీ నేతలు కేవలం 'మేం ఇది ఇచ్చాం, అది ఇచ్చాం' అని లబ్ధిదారుల జాబితా చదివి వినిపించారే తప్ప, స్థానిక సమస్యలను పట్టించుకోలేదని చెబుతున్నారు. కూటమి నేతలు ఆ తప్పు చేయకూడదని, తాము చేసిన మంచిని చెబుతూనే, ప్రజలు పడుతున్న ఇబ్బందులను ఓపికగా వినాలని సీఎం దిశానిర్దేశం చేస్తున్నారు. ప్రజలు చెప్పిన సమస్యలను నోట్ చేసుకుని, వాటిని నిర్ణీత కాలంలో పరిష్కరిస్తేనే ఈ ప్రోగ్రామ్‌కు అసలైన క్రెడిట్ దక్కుతుందని చెబుతున్నారు. అదే సమయంలో ఓట్లతో సంబంధం లేకుండా ప్రతి ఇంటికి వెళ్లడం, విపక్షానికి చెందిన కార్యకర్తల ఇళ్లకు వెళ్లినప్పుడు కూడా హుందాగా వ్యవహరించడం ద్వారా మైలేజ్ పెంచుకోవాలని ప్రభుత్వం సూచిస్తోంది.

# కాక్రోచ్ జనతా పార్టీకి బీజేపీ ఫస్ట్ వార్నింగ్! విదేశీ కుట్రలపై నితిన్ నబిన్ నిప్పులు.. అసలేం జరుగుతోంది?



**హైదరాబాద్ పెన్ పవర్:** భారత రాజకీయాల్లో సంచలన వ్యాఖ్యలకు కేరాఫ్ అడ్రస్‌గా మారారు బీజేపీ కొత్త జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్. జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలిసారిగా జార్ఖండ్‌లో పర్యటిస్తున్న ఆయన, రాంచీలో జరిగిన మేధావుల సదస్సులో చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు దేశవ్యాప్తంగా పెను దుమారం రేపుతున్నాయి. విపక్షాలను, దేశ వ్యతిరేక శక్తులను ఉద్దేశించి ఆయన ఉచ్ఛరించిన 'కాక్రోచ్ జనతా పార్టీ' అనే పదం ఇప్పుడు పొలిటికల్ సర్కిల్స్‌లో హాట్ టాపిక్ అవుతోంది.

**యువతపై విదేశీ శక్తుల కన్ను**

రాంచీ వేదికగా నితిన్ నబిన్ దేశ యువతను అలర్ట్ చేస్తూ సంచలన ఆరోపణలు చేశారు. 'దేశానికి లభించిన అతిపెద్ద బలం ఇక్కడి యువశక్తి. కానీ, కొందరు విదేశాల్లో కూర్చుని డిజిటల్ మాధ్యమాల ద్వారా మన యువతను బ్రెయిన్ వాష్ చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. వారి తలల్లోకి దేశ వ్యతిరేక భావజాలాన్ని నూరిపోస్తూ, ప్రతికూల రాజకీయాల వైపు మళ్లించేందుకు కుట్రలు పన్నుతున్నారు' అని నబిన్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అయితే భారత యువత అంత అమాయకులేం కాదని, తమ భవిష్యత్తును తామే నిర్మించుకునే దిశగా సానుకూల రాజకీయాల వైపే మొగ్గు చూపుతారని ఆయన స్పష్టం చేశారు. యువత ఎవరి చేతుల్లోనూ చెప్పుచేతల్లో ఉండే బొమ్మలు కాదని హెచ్చరిస్తూ, విదేశీ శక్తుల కుట్రలను ప్రజాస్వామ్యబద్ధంగానే తిప్పికొడతామని తేల్చి చెప్పారు.

**రైతులకు రెట్టింపు భరోసా**

కేవలం రాజకీయాలే కాకుండా దేశాభివృద్ధిలో రైతుల పాత్రను నబిన్ ప్రత్యేకంగా కొనియాడారు. రైతు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుంది. అన్నదాతలను కేవలం ప్రభుత్వ పథకాల లబ్ధిదారులుగా చూడటం మా పద్ధతి కాదు. వారి ఆదాయాన్ని రెట్టింపు చేయడమే మోదీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెబుతూ వ్యవసాయ రంగానికి బీజేపీ ఇస్తున్న ప్రాధాన్యతను పునరుద్ఘాటించారు.

# స్టేట్ పాలిటిక్స్‌కే షర్మిల పరిమితమా ..!



**హైదరాబాద్ పెన్ పవర్:**కాంగ్రెస్ పార్టీ ఏపీ అధ్యక్షురాలు.. వైఎస్ షర్మిల రాష్ట్ర రాజకీయాలకే పరిమితం కానున్నారా? ఆమె ఆశిం చిన రాజ్యసభ సీటు దక్కడం ఇప్పట్లో సాధ్యంకాదా? అంటే.. ఔననే సమాధానమే వినిపిస్తోంది. తాజాగా కర్ణాటక నుంచి రాజ్యసభలో వైఎస్ షర్మిల అడుగు పెడతారని.. దాదాపు పుష్కర కాలం తర్వాత.. పార్లమెం టులో వైఎస్‌కుటుంబం అడుగు పెడుతుందని.. గళం వినిపిస్తుందని భావించిన వారికి కాంగ్రెస్ అధిష్టా నం భారీ షాకే ఇచ్చింది.వాస్తవానికి షర్మిల రాజ్యసభలో అడుగు పెట్టాలనేది 2019 ఎన్నికల తర్వాత రాజకీయంగా చర్చనీయాం శంగా మారింది. అప్పట్లో వైసీపీ తరపున ఆమె రాజ్యసభలో అడుగు పెట్టాలని భావించారు. కానీ జగన్ ఆమెకు అవకాశం ఇవ్వలేదు. దీంతో 2021లో తెలంగాణలో సొంత పార్టీ పెట్టుకున్నారు. ఆ తర్వాత అక్కడ సక్సెస్ కాలేకపోవడంతో దానిని కాంగ్రెస్లో విలీనం చేసి ఏపీలో ఆ పార్టీ పగ్గాలు చేపట్టారు. దీంతో మంచి గుర్తింపు లభిస్తుందని పార్లమెంట్‌లో అడుగు పెట్టాలని షర్మిల అంచనా వేసుకున్నారు.ఈ క్రమంలోనే 2024 ఎన్నికల్లో కడప నుంచి పోటీ చేశారు. కానీ పరాజయం పాలయ్యారు. ఇక అప్పటినుంచి ఆమె రాజ్యసభ సీటు కోసం ఎదురుచూస్తున్నారు. కర్ణాటకకు చెందిన కీలక నాయకులతో సిఫారసు కూడా చేయించుకున్నారు. దీంతో ఇటీవల పార్టీ అధిష్ఠానం షర్మిలను ఢిల్లీకి ఆహ్వానించి ఈ వ్యవహారం పై చర్చించింది. ఫలితంగా ఇక రాజ్యసభలో అడుగుపెడతారని రాజకీయ వర్గాల్లో చర్చ నడిచింది. కానీ అనూహ్యంగా కర్ణాటక నుంచి కాంగ్రెస్‌కు లభించే మూడు స్థానాల్లో కూడా షర్మిలకు అవకాశం దక్కలేదు.దీంతో ఇప్పుడు ఆమె తీవ్రంగా అవేదనలో కూరుకుపోయారు. అంతేకాదు ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో షర్మిల ఏపీకే పరిమితం కావాల్సిన పరిస్థితి కూడా ఏర్పడింది. దీంతో ఆమె ఏ విధంగా స్పందిస్తారు.. పార్టీని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ఏ మేరకు కృషి చేస్తారు.. అనేది చూడాలి. ప్రస్తుతం ఉన్న రాజకీయ వర్గాల్లో షర్మిల ఫైర్ బ్రాండ్ గా మారారు. ముఖ్యంగా వైసీపీని టార్గెట్ చేయడంలో ఆమె బలమైన నాయకురాలుగా ఎదిగారు అనే చెప్పాలి.ప్రస్తుతం టిడిపి చేస్తున్న -గొడ్డలి పార్టీ- అనే విమర్శ వెనుక షర్మిల ఇచ్చిన నినాదమే కారణమని చెప్పాలి. కొన్నాళ్ల కిందట షర్మిల మాట్లాడుతూ.. కడప జిల్లాకు -అవి గొడ్డలి- అని పేరు పెట్టుకోవాలని వైసీపీకి పిలుపునిచ్చారు. అనంతరం టిడిపి దీనిని అందిపుచ్చుకొని గొడ్డలి పార్టీగా ప్రచారం చేసింది. ఇలా షర్మిల వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నారు. అయితే ఈ క్రమంలో రాజ్యసభ సీటు గనక ఇచ్చి ఉంటే ఆమెకు మరింత బలం చేకూరేదన్న వాదన వినిపిస్తోంది. కానీ, పార్టీ మాత్రం తాజాగా ఆమెకు షాక్ ఇచ్చిందని చెప్పాలి. మరి ఈ షాక్ నుంచి తేరుకుని ఆమె పార్టీ కోసం పని చేస్తారా? లేకపోతే మౌనంగా ఉంటారా? వచ్చే ఎన్నికల దాకా వేచి చూస్తారా? అనేది చూడాలి.

# టీడీపీలో తూర్పు గాలి... సీనియర్లకు అర్ధం కావాలి !

**హైదరాబాద్ పెన్ పవర్:**తూర్పు అంటే మార్పు. తూర్పు అంటే వేకువ. తూర్పు అంటే అరుణోదయం. కొత్త ఆవిష్కరణ. నూతనమైన రోజు పుట్టుక. ఇలా ఎన్నో చెప్పుకోవచ్చు. ఇపుడు టీడీపీలో కూడా తూర్పు గాలి బలంగా వీస్తోంది అంటే కొత్త ఉషస్సు కోసం చూస్తోంది. నవ శక్తిని యువ శక్తిని కలిపి పట్టం కడుతోంది. తాజాదనానికి నూతనత్వానికి అగ్ర తాంబూలం అందిస్తోంది. తెలుగుదేశంలో మొదలైన ఈ పరిణామ క్రమం అయితే అనివార్యం. ఇది జరిగి తీరాల్సిందే. ఒక రాజకీయ పార్టీ తన దశ దిశను ఎప్పటికప్పుడు మార్చుకోవాల్సి ఉంటుంది. కాలానికి ఎవరూ ఎదురీదలేరు. కాలం తెచ్చే మార్పులు చేదుగా ఉన్నా స్వీకరించాల్సిందే. టీడీపీలో ఇపుడు కొత్త పూత పూస్తోంది.

**అంటే పాత రోతని కాదు, కాస్తా పక్కకు తొలగమని మాత్రమే అర్ధం.**

**సీనియర్లకు బ్యాక్ బెంచ్ :**

ఒక రాజకీయ పార్టీ ఎన్నో సార్లు ఎందరికో అవకాశం ఇస్తోంది. అలా ఇవ్వడం కేవలం భారతీయ రాజకీయాల్లోనే ఎక్కువగా కనిపిస్తోంది. అందుకే మన దగ్గర వృద్ధ నాయకత్వం ఉంటుంది.రెండున్నర లక్షల జనాభాకు ఒకరు ఎమ్మెల్యే అవుతారు. ఇరవై లక్షల జనాభాకు ఒకరు ఎంపీ అవుతారు. ఇక మంత్రి అయ్యేవారు కనీసంగా పాతిక లక్షల మందిలో ఒకరే ఉంటారు. ఇవన్నీ రాజకీయ గణితాలు. జాతకాలు నమ్మినా నమ్మకపోయినా ఈ గణితాన్ని ఫాలో కావాల్సిందే. ఇక చూస్తే దేశంలో ట్రెడిషనల్ పార్టీలు అనేకం ఉన్నాయి. అవి ఒక అభ్యర్ధికే పదే పదే అవకాశాలు ఇస్తూ పోతూంటాయి. దాని వల్ల ఆయా నియోజకవర్గాలలోనే చాలా మంది జెండా మోసి ముసలివారు అయిపోతున్నారు. చాన్స్ మాత్రం దక్కడం లేదు. ఎట్టకేలకు టీడీపీ ఈ సత్యం తెలుసుకుంది. మార్పు కనిపిస్తోంది. దాంతో సీనియర్లకు బ్యాక్ బెంచ్ చూపిస్తోంది.

**ఏ పదవి అయినా సరే :**


టీడీపీలో ఏ పదవి అయినా సరే ఇక మీదట కొత్త వారికే దక్కుతుంది. అలాగే యువతకే పెద్ద పీట వేస్తారు. అదే విధంగా జనాలకు న్యూ ఫేస్ చూపిస్తుంది. ఆ తాజాదనమే పార్టీకి ఎనలేని ధనంగా మారి మరిన్ని దశాబ్దాల పాటు పార్టీ ప్రగతి దారులలో పయనిస్తుందని నమ్ముతోంది. దాంతో అది ఎమ్మెల్యే అయినా మంత్రి అయినా ఎంపీ అయినా రాజ్యసభకు అయినా యూత్ కే టీడీపీ ప్రయారిటీ ఇస్తోంది. తాజాగా టీడీపీలో రాజ్యసభ సభ్యుల ఎంపిక అలాగే జరిగింది. దాంతో సీనియర్లు ఖంగు తింటున్నారు అని వార్తలు వస్తున్నాయి. కానీ ఈ పరిణామ క్రమం అన్నది 2024 నుంచే మొదలైంది. అది ఇప్పటికే వారికి అలవాటు కావాలని కూడా అంటున్న వారూ ఉన్నారు.

**వీరంతా ఆశించినా :**

ఇక టీడీపీకి తాజాగా మూడు రాజ్యసభ సీట్లు ఉంటే దాని కోసం పెద్ద ఎత్తున పోటీ జరిగింది. ఆ లిస్ట్ చూస్తే మాజీ ఎంపీలు గల్లా జయదేవ్, కంభంపాటి రామ్మోహన్ రావు, యనమల రామకృష్ణుడు, వర్ల రామయ్య వంటి ఉన్నారు. వీరంతా రాజ్యసభకు వెళ్ళాలని ఉత్సాహం చూపించారు. కానీ టీడీపీ లిస్ట్ చూస్తే సీనియారిటీకి నో చాన్స్ అని తేలిపోయింది ఇది పార్టీకి మంచిదని అంతా అంటున్నారు. అయితే సీనియర్లు మాత్రం నొచ్చుకుంటున్నారు. తమకు లేదా అవకాశం అని మధన పడుతున్నారు. అది సహజమైన పరిణామం. కానీ ఎవరూ చేయగలిగింది అయితే లేదు టీడీపీ ఒక విధానం పెట్టుకుని ముందుకు సాగుతోంది. నాలుగున్నర దశాబ్దాల టీడీపీ కొత్త రెక్కలు తొడుక్కోవాలని చూస్తోంది. కొత్త నీరుని ఆహ్వానిస్తోంది. అందుకే ఈ ఎంపికలు అని అంటున్నారు సీనియర్లు ఆశించడంలో తప్పు కాదు కానీ ఆవేదన చెందడంలోనే ఉంది అని అంటున్నారు. టీడీపీలో మారుతున్న గాలిని అర్ధం చేసుకోవాల్సి ఉందని కూడా అంటున్నారు. ఇదిలా ఉంటే పార్టీ ఏపీ ప్రెసిడెంట్ పల్లా శ్రీనివాసరావు ఆశావహులకు స్వయంగా ఫోన్లు చేసి సర్ది చెబుతున్నారని భోగట్టా.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965

# 'ఆశావహుల'.. రుసరుస.. వాట్ నెక్ట్స్.. ?



ప్రస్తుతం జరిగిన రాజ్యసభ సీట్ల కేటాయింపుపై చాలా మంది సీనియర్లు ఆశలు పెట్టుకున్నారు. వీరిలో వర్ల రామయ్య, దేవినేని ఉమా మహేశ్వరరావు, యనమల రామకృష్ణుడు.. ఇలా చాలా మంది ఉన్నారు. అయితే.. వీరిలో ఒక్కరికి కూడా అవకాశం రాలేదు. ఇదే ఇప్పుడు సదరు నేతలకు ఇబ్బందిగా మారింది. అలాగని పార్టీని వదిలి పెట్టి పోయే పరిస్థితిలేదు. ఆల్టర్ నేట్ రాజకీయాలు చేసేందుకు కూడా అవకాశం లేదు.కానీ, ఈ తరహా అసంతృప్తి కారణంగా.. క్షేత్రస్థాయిలో టీడీపీ తీవ్రంగా దెబ్బతినే పరిస్థితి ఉంటుందని అంటున్నారు. వచ్చే ఎన్నికల నాటికి క్షేత్రస్థాయిలో పార్టీ పుంజుకోవాలని ఆలోచన చేస్తున్న చంద్రబాబు.. సీనియర్లను దగ్గర చేసుకునే ప్రయత్నం చేయాల్సి ఉంటుంది. పదవులు ఇచ్చారా? ఇవ్వలేదా? అనేది పక్కన పెడితే.. వారిలో అసంతృప్తి పెరగకుండా చూడాలి. దేవినేని ఉమా.. గత ఎన్నికల్లో టికెట్ త్యాగం చేశారు. ఆ సమయంలోనే ఆయనకు పదవిపై హామీ ఇచ్చారు.

కానీ, ఇప్పటి వరకు ఏ చిన్న పదవిని కూడా ఇవ్వలేదు. ఆయన పంటిబిగువున బాధను భరిస్తున్నారన్నది వాస్తవం. ఇది.. మైలవరం నియోజవర్గంలో ప్రభావం చూపించే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా దేవినేనికి కమ్మ సామాజిక వర్గంలో బలమైన కేడర్ ఉంది. ఆయనకు పదవి ఇవ్వకపోవడం.. ఇప్పుడు వారు కూడా పార్టీపై ఆగ్రహంతోనే ఉన్నారు. ఇక, వర్ల రామయ్యకు మాదిగ సామాజిక వర్గంలో పట్టుంది. ఆయన కుమారుడు పామర్రు ఎమ్మెల్యేగాఉన్నారు.అయితే.. గతంలో అవకాశం లేనప్పుడే.. వర్లను రాజ్యసభకు పోటీగా పెట్టారు. ఆయన ఓడిపోయారు. అనం తరం.. ఆయనకు పార్టీలో అవకాశం ఇచ్చినా.. పదవి విషయంలో క్లారిటీ లేకుండా పోయింది. ఇది అంత ర్గతంగామాదిగలను పార్టీకి దూరం చేసే అవకాశం ఉందని అంటున్నారు. మరోవైపు యనమల రామకృష్ణుడు పరిస్థితి కూడా ఇలానే ఉంది. ఆయన నేరుగా తనకు రాజ్యసభలో అడుగు పెట్టాలని ఉందని.. చెప్పారు. కానీ, ఆయనకు అవకాశం ఇవ్వలేదు. పోనీ.. పోటీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇవ్వలేక పోవచ్చు. కానీ.. వారితో చర్చించి.. శాంత పరిచేందుకు కూడా చంద్రబాబు ప్రయత్నం చేయకపోవడం మరింత ఇబ్బందిగా మారుతోందని అంటున్నారు. ఈ పరిణామాలే ప్రభుత్వానికి, పార్టీకి కూడా ఇబ్బందిగా మారే అవకాశం ఉంటుందని అంటున్నారు.

# ఫస్ట్ టైమ్: మోడీ సర్కారుకు 7 రోజుల అల్టిమేటం!




కేంద్రంలో 2014లో ఏర్పడిన ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం.. ఒక దశలో అవి శ్వాస తీర్మానం ఎదుర్కొంది. దీనిని విజయవంతంగా నెగ్గారు. ఇక ఆ తర్వాత.. ఇప్పటి వరకు గడిచిన 12 ఏళ్ల కాలంలో మూడు సార్లు అధికారంలోకి వచ్చినా.. మోడీకి తిరుగులేదన్న విషయం తెలిసిందే. పైగా ఎవరూ మోడీకి, ఆయన ప్రభుత్వానికి కూడా అల్టిమేటం జారీ చేసింది కూడా లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షమే అయినా.. ఇలా అల్టిమేటం అయితే జారీ చేయలేదు.

కానీ, తాజాగా కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కే ప్రధాని మోడీ సర్కారుకు అల్టిమే టం జారీ చేశారు. ఏడు రోజుల సమయం ఇస్తున్నామన్నారు.ఈలోగా కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రదాన్‌తో రాజీనామా చేయించాలని డిమాండ్ చేశారు. లేకపోతే.. ప్రధానే స్వయంగా ఆయనను బర్తరఫ్ చేయాలని పట్టుబట్టారు. శనివారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జంతర్ మంతర్ వద్ద నిరసన వ్యక్తం చేసిన సీజేపీ.. ఆరు గంటలకు ముగించింది.ఈ సందర్భంగా దీప్కే సహా.. కాక్రోచ్ పార్టీ అధికార ప్రతినిధి సౌరవ్ దాస్ మీడియాతో మాట్లాడారు. ఇప్పు డు జరిగింది ట్రయల్ మాత్రమేనని .. అసలు మూవీ ముందుందని వ్యాఖ్యానించారు. మోడీ హయాంలో విద్యావ్యవస్థపై అనేక ఆరోపణలు వస్తున్నాయన్నారు. త్రిభాషా సూత్రాన్ని బలవంతంగా రుద్దుతున్నా రని.. నీట్ పరీక్ష పేపర్ లీకై.. లక్షలాది మంది విద్యార్థుల భవిత అగమ్య గోచరంగా మారిందని అన్నారు. అయినా.. మంత్రిని తొలగించలేదన్నారు. ఏడు రోజుల్లో నిర్ణయం తీసుకోకపోతే.. తమ కార్యాచరణ ప్రకటిస్తున్నామన్నారు.

**బొద్దింకలకు భయపడతారా?**

అయితే.. కాక్రోచ్ జనతా పార్టీకి లభించిన ఆదరణ.. చేపట్టిన నిరసనపై బీజేపీ నాయకులు విమర్శలు గుప్పించారు. ఈ క్రమంలో వారు సీజేపీని ఎద్దేవా చేశారు. --బొద్దింకలకు ఎవరైనా భయపడతారా?.. అవి కనిపిస్తే.. తరిమి తరిమి కొడతారు.-- అని బీజేపీ ఎంపీ ఒకరు వ్యాఖ్యానించారు. బొద్దింకల చప్పుడును ఎవరూ పట్టించుకోరని.. విసుగు చెందుతారని వ్యాఖ్యానించారు. --కాక్రోచ్‌ల గొడవను ఎవరూ పట్టించుకోరు. వాటి గోలను ఎవరూ వినరు. ఇదంతా ప్రచారం కోసమే-- అని బీజేపీ ఎంపీ ఒకరు వ్యాఖ్యానించారు.

# చీజుజు రీఎగ్జామ్‌కు భారీ సెక్యూరిటీ.. తొలిసారి రంగంలోకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్!



మెడికల్ సీట్ల కోసం జరిగే నీట్ పరీక్షపై కేంద్రం ఒక ముఖ్యమైన నిర్ణయం ప్రకటించింది.మే నెలలో జరిగిన పేపర్ లీకేజీ ఉదంతం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించడంతో, జూన్ 21న జరగబోయే రీ-ఎగ్జామ్‌ను పకడ్బందీగా నిర్వహించేందుకు సిద్ధమైంది. ఎక్కడా చిన్న తప్పు కూడా జరగకూడదని భావిస్తూ, ప్రశ్నపత్రాల భద్రత కోసం ఏకంగా భారత వాయుసేన సాయం తీసుకుంటోంది. దీనికి సంబంధించిన ఆసక్తికర వివరాలు ఇక్కడ ఉన్నాయి.

**ఎయిర్‌ఫోర్స్ పర్యవేక్షణలో పేపర్ల తరలింపు:**

నీట్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ప్రశ్నపత్రాల రవాణా కోసం తొలిసారిగా ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ విమానాలు, హెలికాప్టర్లను వాడుతున్నారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్ వెల్లడించిన సమాచారం ప్రకారం.. దేశవ్యాప్తంగా ఉన్న పరీక్షా కేంద్రాలకు అత్యంత వేగంగా, సురక్షితంగా పేపర్లను చేరవేయడమే దీని ప్రధాన ఉద్దేశం. ఇక రవాణా సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా వాయుసేన భద్రత కల్పిస్తుంది.

**భద్రతా చర్యలు ఎందుకు?:**

గత మే 3న జరిగిన నీట్ పరీక్ష ప్రశ్నపత్రాలు లీకయ్యాయన్న ఆరోపణలతో విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపారు. ఇక లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో ముడిపడి ఉన్న ఈ పరీక్ష విషయంలో కేంద్ర ప్రభుత్వం ఈసారి ఎటువంటి రిస్క్ తీసుకోవడం లేదు. పేపర్ లీకేజీ మాఫియాకు చెక్ పెట్టడానికి, అత్యంత గోప్యతను పాటించడానికి వాయుసేన సేవలను వినియోగించుకోవడమే సరైన మార్గమని నిర్ణయించింది.

**రీ-ఎగ్జామ్ ఎప్పుడు?:**

పలు అగ్ని పరీక్షల తర్వాత, రద్దయిన నీట్ యూజీ పరీక్షను జూన్ 21న నిర్వహించేందుకు ఎన్‌టీఏ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. దేశంలోని ప్రధాన నగరాల నుంచి మారుమూల ప్రాంతాల వరకు పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. ఇక ఈసారి నిర్వహణలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా టెక్నాలజీని కూడా భారీగా వాడుతున్నారు.

**దేశంలోనే తొలిసారి:**

సాధారణంగా పరీక్షా పత్రాలను బ్యాంక్ లాకర్లలో ఉంచి, స్థానిక పోలీసుల భద్రతతో తరలిస్తారు. కానీ ఒక ఎంట్రన్స్ ఎగ్జామ్ కోసం ఏకంగా డిఫెన్స్ రంగానికి చెందిన ఎయిర్‌ఫోర్స్‌ను రంగంలోకి దించడం దేశంలోనే ఇదే తొలిసారి. ఇది పరీక్ష నిర్వహణపై ప్రభుత్వం ఎంత సీరియస్‌గా ఉందో స్పష్టం చేస్తోంది.

పేపర్ లీకేజీల వల్ల నష్టపోయిన అర్హులైన విద్యార్థులకు న్యాయం జరగాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం. వాయుసేన భద్రతలో జరుగుతున్న ఈ పరీక్షతోనైనా నీట్ వివాదానికి తెరపడుతుందని ఆశిద్దాం. ఇక పరీక్ష రాస్తున్న విద్యార్థులంతా ఎటువంటి ఆందోళన చెందకుండా, పటిష్ఠమైన భద్రత మధ్య తమ ప్రతిభను చాటుకోవాలని కోరుకుందాం.

# పుట్టపర్తికి వెనిజులా ప్రెసిడెంట్.. రాక వెనుక ఆంతర్యం!



ఆధ్యాత్మిక నిలయం పుట్టపర్తికి ఒక అంతర్జాతీయ స్థాయి అతిథి విచ్చేశారు. వెనిజులా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్ శనివారం రాత్రి ఏపీలోని సత్యసాయి జిల్లాకు చేరుకున్నారు. భగవాన్ శ్రీ సత్యసాయి బాబాకు పరమ భక్తురాలైన ఆమె, బాబా మహాసమాధిని దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. రాజకీయ సెగలతో అట్టుడుకుతున్న తన దేశంలో శాంతి నెలకొనాలని కోరుకుంటూ ఆమె చేసిన ఈ పర్యటన ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

**ఘన స్వాగతం:**

వెనిజులా తాత్కాలిక ప్రెసిడెంట్ డెల్సీ రోడ్రిగ్జ్ ప్రత్యేక విమానంలో పుట్టపర్తి ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అక్కడ ఆమెకు స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జే. రత్నాకర్ మరియు ఇతర ఉన్నతాధికారులు పుష్పగుచ్ఛాలు అందించి ఘనంగా స్వాగతం పలికారు. ఆమెకు భద్రత కలిపించారు.

**బాబా సన్నిధిలో ప్రార్థనలు:**

ఎయిర్‌పోర్ట్ నుండి ఆమె నేరుగా ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. సాయి కుల్వంత్ హాల్‌లోని బాబా మహాసమాధిని దర్శించుకుని భక్తితో నివాళులర్పించారు.ఇక కాసేపు అక్కడ నిశ్శబ్దంగా కూర్చుని ధ్యానం చేశారు. బాబా సన్నిధిలో గడపడం తనకు ఎంతో మానసిక ప్రశాంతతను ఇస్తుందని ఆమె ఈ సందర్భంగా భావోద్వేగానికి లోనయ్యారు.

**భజనలో పాల్గొన్న ప్రెసిడెంట్:**

డెల్సీ రోడ్రిగ్జ్ కేవలం బాబాను దర్శించుకోవడమే కాకుండా, అక్కడి భజన గీతాలాపనలో కూడా పాల్గొన్నారు. సత్యసాయి భజనలు చేస్తున్నంత సేపు ఆమె ఎంతో భక్తిశ్రద్ధలతో అందులో లీనమైపోయారు. 2024లో కూడా ఆమె పుట్టపర్తిని సందర్శించిన సంగతి తెలిసిందే. ఇక పదవిలో ఉన్నా లేకున్నా బాబాపై తనకున్న భక్తిని ఆమె మరోసారి చాటుకున్నారు.

**వెనిజులాలో నాటకీయ పరిణామాలు:**

అమెరికా సైనిక చర్య తర్వాత వెనిజులాలో రాజకీయాలు ఒక్కసారిగా మారిపోయాయి. నికోలస్ మదురోను అమెరికాదళాలు అదుపులోకి తీసుకుని న్యూయార్క్ తరలించిన నేపథ్యంలో డెల్సీ రోడ్రిగ్జ్ ఆ దేశ బాధ్యతలను స్వీకరించారు. ఇక దేశం క్లిష్ట పరిస్థితుల్లో ఉన్న సమయంలో ఆమె ఆధ్యాత్మిక తోడ్పాటు కోసం బాబా చెంతకు రావడం విశేషం.

ప్రపంచ దేశాలను శాసించే నేతలు సైతం సత్యసాయి బాబా బోధనలకు, ఆయన మహిమలకు ఆకర్షితులవుతారనేది డెల్సీ రోడ్రిగ్జ్ పర్యటనతో మరోసారి రుజువైంది. ఇక బాబా సన్నిధిలో గడపడం తనకు దక్కిన గొప్ప అవకాశమని ఆమె పేర్కొన్నారు. ఈ పర్యటన అనంతరం ఆమె తిరిగి వెనిజులాకు బయలుదేరి వెళ్లనున్నారు.

# సర్..... పార్టీలకు సుర్.. సుర్..!




రాష్ట్రంలో ఈనెల 16 నుంచి ప్రారంభం కానున్న సర్ ప్రక్రియ అని పార్టీలోనూ గుబులు రేపుతోంది. ఇటు అధికారపక్షం టిడిపిలోను.. అటు ప్రతిపక్ష వైసిపీలోను నాయకులు పెద్ద ఎత్తున సర్ ప్రక్రియపై తర్జన భర్జన పడుతున్నారు. తమ ఓటు బ్యాంకు ఎక్కడ పోతుందో అనే చర్చ కనిపిస్తోంది. దీంతో టిడిపి వైసిపిలు ఎవరికి వారు క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు అదే విధంగా నాయకులకు సర్ విధానం పై ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్నారు. నియోజకవర్గాలు, మండలాల వారీగా కూడా క్షేత్రస్థాయిలో నాయకులకు సూచనలు సలహాలు కూడా ఇస్తున్నారు.వాస్తవానికి అధికార పార్టీలో ఈ తరహా విధానం, ప్రక్రియ వంటివి చోటు చేసుకోవడం ఇదే తొలిసారి. పైగా బిజెపి సహా ఎన్డీఏ పాలిత రాష్ట్రాల్లో సర్ ప్రక్రియను స్వాగతించారు. అయితే, ఏపీలో మాత్రం వైసిపి తమ ఓటు బ్యాంకు ను ఎక్కడ తీసేస్తుందో అన్న చర్చ టిడిపిలో కనిపిస్తుంది. ఈ విషయాన్ని పార్టీ అధినేత సీఎం చంద్రబాబు ఇటీవల ప్రకటించారు. వైసీపీ విషయంలో అప్రమత్తంగా ఉండాలని, తమకు బలం లేని చోట ఓటు బ్యాంకును సృష్టించుకునేందుకు టిడిపి ఓట్లను తొలగించే అవకాశం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

మరోవైపు వైసీపీ కూడా ఇదే ఆలోచనతో ఉంది. తమ ఓటు బ్యాంకు ను ఎక్కడ తీసేస్తారో అనే చర్చ వైసీపీలో కూడా జరుగుతోంది. ఇక మిగిలిన పార్టీలలో ఈ తరహా చర్చ పెద్దగా లేనప్పటికీ క్షేత్రస్థాయిలో ఎలాంటి ప్రభావం కనిపిస్తుంది? అనే విషయంపై పార్టీలు కూడా దృష్టి పెట్టాయి. కాంగ్రెస్ పార్టీ -సర్- ప్రక్రియను వ్యతిరేకిస్తున్న విషయం తెలిసిందే. జాతీయస్థాయిలో రాహుల్ గాంధీ సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేశారు. దీనికి ఏపీ పార్టీ చీఫ్ గా ఉన్న షర్మిల కూడా మద్దతు పలికారు.ఈ నేపథ్యంలో త్వరలో ఏపీలో ప్రారంభంకానున్న సర్ ప్రక్రియపై షర్మిల ఎలాంటి వ్యూహాలు రచిస్తారు.. ఏ విధంగా ముందుకు సాగుతారు అనేది చూడాలి. నిజానికి ఇతర పార్టీలకు క్షేత్రస్థాయిలో కేడర్ ఉంది. నాయకులు కూడా ఉన్నారు. కానీ కాంగ్రెస్ విషయానికి వస్తే క్యాడరు, నాయకులు కూడా కనిపిస్తున్న పరిస్థితి లేదు. గతంలో షర్మిల వచ్చినప్పుడు కొంతమంది సీనియర్ నాయకులు ఆమెను కలుసుకునేవారు. ఇటీవల కాలంలో అది కూడా తగ్గిపోయింది.

దీంతో ఇప్పుడు సర్ విషయంలో ఏం చేస్తారనేది చూడాలి.

ఇక, జనసేన పార్టీ క్షేత్రస్థాయిలో నాయకులకు ఈ బాధ్యతలు అప్పగించింది. జనసేన ఓటు బ్యాంకు కోల్పోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకటికి రెండుసార్లు జాబితాలను పరిశీలించాలని కూడా పేర్కొంది. ఇంటింటికి తిరగడంతో పాటు జనసేన అనుకూల ఓటర్లను అప్రమత్తం చేయాలని కూడా పేర్కొంది. పార్టీ తరఫున ఇప్పటికే క్షేత్రస్థాయిలో ఆదేశాలు అందాయి. ఈ నేపథ్యంలో క్షేత్రస్థాయిలో నాయకులు ఇంటింటికి వెళ్లి తమ ఓటు బ్యాంకును పరిరక్షించుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇలా ఏ పార్టీకి ఆ పార్టీ సర్ ప్రక్రియపై తర్జన భర్జన పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.

# ఖనిజాన్వేషణలోనూ ఏఐ... రూ.100 కోట్లతో భారత్ భారీ ముందడుగు

ఖనిజాన్వేషణ కోసం రూ.100 కోట్లతో ప్రత్యేక కేంద్రం

బెంగళూరులో ఏర్పాటు చేయనున్న జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషీన్ లెర్నింగ్ వినియోగం

భూగర్భంలో దాగి ఉన్న కీలక ఖనిజాల గుర్తింపు లక్ష్యం

రాబోయే ఐదేళ్లలో 8.5 లక్షల చ.కి.మీ. ప్రాంతంపై విశ్లేషణ



భారత ఖనిజాన్వేషణ రంగంలో సాంకేతికతను అందిపుచ్చుకుంటూ కేంద్ర ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలో కీలకమైన, భూగర్భంలో లోతుగా ఉన్న ఖనిజ నిక్షేపాలను గుర్తించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కేంద్రాన్ని ఏర్పాటు చేయనుంది. ఇందుకోసం రూ.100 కోట్ల వ్యయంతో బెంగళూరులో "డేటా ప్రాసెసింగ్, ఇంటర్‌ప్రిటేషన్ అండ్ ఇంటిగ్రేషన్ సెంటర్" (డీపీఐఐసీ)ను జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (జీఎస్ఐ) నెలకొల్పనుంది. ఈ కేంద్రం దశాబ్దాలుగా సేకరించిన భూగర్భ, భౌగోళిక, రసాయన, ఉపగ్రహ డేటాను విశ్లేషించడానికి ఒక ప్రధాన హబ్‌గా పనిచేస్తుంది. ఏఐ, మెషీన్ లెర్నింగ్ టెక్నాలజీల సహాయంతో ఖనిజాలు లభించే అధిక సంభావ్యత ఉన్న ప్రాంతాలను గుర్తించి, ప్రత్యేక మ్యాపులను రూపొందిస్తుంది. దీనివల్ల సంప్రదాయ పద్ధతులతో పోలిస్తే సమయం, ఖర్చు ఆదా కావడంతో పాటు నష్టభయం కూడా తగ్గుతుంది. రాబోయే ఐదేళ్లలో దాదాపు 8.5 లక్షల చదరపు కిలోమీటర్ల ప్రాంతంలో ఖనిజ సంభావ్యతపై ఈ కేంద్రం విశ్లేషణ చేయనుంది. ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక ఇంధనం, సెమీకండక్టర్లు, రక్షణ రంగాలకు అవసరమైన కీలక ఖనిజాల కోసం ఇతర దేశాలపై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలన్న జాతీయ లక్ష్యంలో భాగంగా ఈ ప్రాజెక్టును చేపట్టారు. నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌లో ఇది ఒక ముఖ్యమైన అడుగు. ఈ అత్యాధునిక కేంద్రం ఏర్పాటు ప్రణాళికలు కొంతకాలంగా కొనసాగుతుండగా, జూన్ 7న దీనిపై స్పష్టమైన ప్రకటన వెలువడింది. ఈ పరిణామం ఖనిజ భద్రత కోసం సాంకేతికతను ఉపయోగించుకోవడంలో ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తోందని, ఇది దేశ ఖనిజాన్వేషణలో ఒక గేమ్-ఛేంజర్‌గా నిలుస్తుందని అధికారులు భావిస్తున్నారు.

# పెద్దవాళ్ల కోసం టాయ్..స్ట్రెస్ రిలీఫ్ కీబోర్డ్!




సాధారణంగా పిల్లల కోసం టాయ్స్ తయారుచేస్తుంటారు. కానీ, పెద్దవాళ్ల కోసం ఒక టాయ్ తయారుచేసింది కొకూన్‌కార్ట్ అనే కంపెనీ. ప్రెజర్ ఎక్కువగా ఉన్నప్పుడు రిలీఫ్ ఇచ్చేందుకు ఈ గాడ్జెట్? ఉపయోగపడుతుంది. ముఖ్యంగా కంప్యూటర్ల ముందు గంటల తరబడి గడిపే ఉద్యోగులకు ఇది ఒక గొప్ప రిలాక్సేషన్ టూల్? అని చెప్పొచ్చు. దీని డిజైన్? అసలైన మెకానికల్ కీబోర్డ్ బటన్‌ను పోలి ఉండటం వల్ల దీన్ని నొక్కినప్పుడు వచ్చే 'క్లిక్' అనే శబ్దం, చేతికి తగిలే స్పర్శ మనసుకు తృప్తిని ఇస్తాయి.

ఇందులో అమర్చిన ఎల్ఈడీ లైట్లు బటన్ నొక్కిన ప్రతిసారీ రంగురంగుల్లో మెరుస్తూ ఆకర్షణీయంగా కనిపిస్తాయి. దీన్ని బైక్ కీలకు, బ్యాగులకు లేదా జేబులకు ఈజీగా తగిలించుకుని వెంట తీసుకువెళ్లొచ్చు. టెన్షన్?గా ఉన్నప్పుడు, బోర్ కొట్టినప్పుడు లేదా ఏదైనా విషయంపై ఏకాగ్రత కుదరనప్పుడు ఈ చిన్న గాడ్జెట్‌తో ఆడుకోవడం వల్ల మనసు ప్రశాంతంగా మారుతుంది. ఇది కేవలం ఒక ఆట వస్తువులా మాత్రమే కాకుండా, చేతి వేళ్లకు ఒక మంచి వ్యాయామంలా, టేబుల్‌పై పెట్టుకోవడానికి ఒక అందమైన డెకరేషన్ పీస్‌లా కూడా ఉపయోగపడుతుంది.

# ఓటీపీ, పాస్ వర్డ్ కు గుడ్‌బై.. వాట్సాప్, ఫేస్‌బుక్ లాగిన్ కోసం కొత్త టెక్నాలజీ!

OTP\T లేదా పాస్‌వర్డ్ లకు గుడ్ బై చెప్పే రోజులు వచ్చాయి. ఇప్పటివరకు మనం వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్ ,ఫేస్‌బుక్‌లలోకి లాగిన్ అవ్వాలంటే పాస్ వర్డ్, ఓటీపీ వెరిఫికేషన్ వంటి ప్రాసెస్ ఉంది.. ఇకమీదట ఇవన్నీ ఉండవు.. ఒక్కసారి మీ మొబైల్ నంబర్ వెరిఫికేషన్ చేసుకుంటే చాలు.. లాగిన్ అవడం చాలా సులభం. వొడాఫోన్ ఐడియా, మెటా కలిసి ఓ కొత్త నెట్ వర్క్ ఆధారిత టెక్నాలజీని అందుబాటులో తెచ్చాయి. అదే సైలెంట్ మొబైల్ వెరిఫికేషన్ (SMV) టెక్నాలజీ.. ఫుల్ డెటెయిల్స్ చూద్దాం..

వోడాఫోన్ ఐడియా (ఎఐ) డిజిటల్ భద్రతను మరింత బలోపేతం చేసేందుకు మెటా సంస్థతో చేతులు కలిపింది. సైలెంట్ మొబైల్ వెరిఫికేషన్ (SMV) అనే కొత్త సెక్యూరిటీ టెక్నాలజీని తీసుకొచ్చింది. ఇది ముఖ్యంగా WhatsApp, Instagram, Facebook వంటి మెటా యాప్‌లలో లాగిన్ ప్రక్రియను మరింత వేగవంతం చేయనుంది. సాధారణంగా లాగిన్ సమయంలో ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు వంటి వెరిఫికేషన్ ఉంటుంది. కానీ ఎస్ఎంవీ ద్వారా ఈ ప్రక్రియ పూర్తిగా మారిపోనుంది. కస్టమర్ కేవలం తమ మొబైల్ నంబర్‌ను ఎంటర్ చేస్తే చాలు. తరువాత ఎఐ నెట్‌వర్క్ బ్యాక్‌గ్రౌండ్‌లో పనిచేస్తూ ఆ నంబర్ వినియోగదారుడి సిమ్‌తో సరిపోలుతుందా లేదా అనేది వెరిఫై చేస్తుంది. అన్ని వివరాలు సరైనవైతే యాప్‌లోకి ఆటోమేటిక్‌గా లాగిన్ అవ్వచ్చు. ఎలాంటి సరిపోలిక లేకపోతే యాక్సెస్‌ను వెంటనే బ్లాక్ చేస్తుంది.




ఈ సిస్టమ్ తో ఓటీపీ ఆధారిత లాగిన్లు, యాప్ అప్డేట్స్ తో పాస్‌వర్డ్‌ల జాగ్రత్త అవసరం తగ్గిపోతుంది. లాగిన్ ప్రక్రియ చాలా సులభంగా, వేగంగా మారుతుంది. ముఖ్యంగా ఫిషింగ్, సిమ్ స్వాపింగ్, సోషల్ ఇంజనీరింగ్ వంటి సైబర్ మోసాలను ప్రారంభ దశలోనే అడ్డుకోవడంలో ఈ సిస్టమ్ బాగా పనిచేస్తుందంటోంది వొడాఫోన్ సంస్థ. SMV సిస్టమ్ కొత్త యూజర్ రిజిస్ట్రేషన్, మొబైల్ నంబర్ వెరిఫికేషన్, లాగిన్, ఖాతా రికవరీ వంటి ప్రక్రియలను కూడా వేగవంతం చేస్తుంది. ఎఐ ఈ టెక్నాలజీని కేవలం మెటా యాప్‌లకే పరిమితం చేయకుండా భవిష్యత్తులో ఇతర డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లకు విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తోంది. దీంతో భారతీయ వినియోగదారులకు మరింత సేఫ్టీ, ఈజీ డిజిటల్ సేవలు అందనున్నాయి.

# రూ. 6 వేల జీతం.. కోట్లలో ఆస్తులు.. మైండ్ బ్లోయింగ్ సంపాదన గురూ..



ఒడిశాలో విజిలెన్స్ అధికారులకు చిక్కిన అవినీతి అధికారి ఉదంతం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. కేవలం రూ.6 వేల జీతంతో ఉద్యోగంలో చేరిన అసిస్టెంట్ ఇంజనీర్ ఏకంగా కోట్ల ఆస్తులు సంపాదించాడు. అక్రమార్జనే ధ్యేయంగా ప్రజల డబ్బును దోచేసిన ఆ అవినీతి తిమింగళం లీలలు విజిలెన్స్ దృష్టికి వెళ్లాయి. కట్ చేస్తే, గురుడు ఇప్పుడు కటకటాల్లోకి వెళ్లాడు. తీవ్ర చర్చనీయాంశంగా మారిన ఈ అవినీతి ఉదంతంపై స్థానిక మీడియా కథనాలు ఇప్పుడు హాట్ టాపిక్ అవుతున్నాయి. ఆ అవినీతి చక్రవర్తి పేరే వైకుంఠనాథ్ బెహెరా. ఐటీడీఏలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరుగా పని చేస్తున్న ఇతగాడి అక్రమ సామ్రాజ్యం తెలిస్తే నోరెళ్లబెట్టాల్సిందే అంటున్నారు.

**లాకర్లలో నోట్ల కట్టల గుట్టలు**

వైకుంఠనాథ్ బెహెరాపై వచ్చిన ఆరోపణలతో విజిలెన్స్ అధికారులు పక్కా ప్లాన్‌తో సోదాలు చేపట్టారు. ఆయన ఇళ్లు, ఆఫీసులతో పాటు బ్యాంకు లాకర్లను తెరిచి చూసిన అధికారులకు మైండ్ బ్లాంక్ అయింది. ఆ లాకర్లలో ఏకంగా రూ.2 కోట్ల విలువైన రూ.500 నోట్ల కట్టలు గుట్టలుగా దర్శనమిచ్చాయి. నోట్లను లెక్కించడానికి విజిలెన్స్ అధికారులు కౌంటింగ్ మిషన్లను వాడాల్సి వచ్చిందంటే ఈయన ఏ రేంజ్‌లో నొక్కేసాడో అర్థం చేసుకోవచ్చు.

**5 బిల్డింగ్‌లు.. 13 ప్లాట్లు**

నెలవారీ జీతంతో బతికే ఉద్యోగి సంపాదన చూసి విచారణాధికారులే అవాక్కయ్యారు. ప్రజల సొమ్మును అడ్డగోలుగా దండుకుని వేల గజాల స్థిరాస్తులను కూడబెట్టాడు. సోదాల్లో తేలిన ప్రాథమిక ఆస్తుల లిస్ట్ సంచలనంగా మారింది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఏకంగా 5 భారీ బిల్డింగ్‌లు కట్టిన బెహెరా, భవిష్యత్తు పెట్టుబడుల కోసం మరో 13 ఖరీదైన ప్లాట్లు సిద్ధం చేసుకున్నాడని అధికారులు గుర్తించారు. ఇవి కాకుండా భారీ ఎత్తున దొరికిన బంగారం, వెండి ఆభరణాలు, ఇతర పెట్టుబడులపై విజిలెన్స్ లెక్కింపు ఇంకా కొనసాగుతూనే ఉంది. ఈ అవినీతి తిమింగలం వ్యవహారం బయటపడటంతో ఒడిశా స్థానిక మీడియాలో కథనాలు హోరెత్తిపోతున్నాయి. ఐటీడీఏ పరిధిలో గిరిజన ప్రాంతాల అభివృద్ధి నిధులను, టెండర్లను ఈయన ఏ విధంగా పక్కదారి పట్టించాడనే అంశాలపై మీడియా వరుస కథనాలతో ఊదరగొడుతోంది. కేవలం రూ. 6 వేల జీతంతో ప్రస్థానం మొదలుపెట్టి ఇంత పెద్ద సామ్రాజ్యాన్ని నిర్మించడం వెనుక డిపార్ట్‌మెంట్‌లో ఇతర పెద్దల హస్తం, బినామీల నెట్‌వర్క్ ఉందా అనే కోణంలో విజిలెన్స్ లోతుగా దర్యాప్తు చేస్తోందని చెబుతున్నారు. ప్రస్తుతం ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో వైకుంఠనాథ్ బెహెరాను విజిలెన్స్ అధికారులు రిమాండ్‌కు తరలించారు.

# ఫోన్‌లో మోసం మాటలు వెంటనే గుర్తించే.. సరికొత్త ఫీచర్ గూగుల్ స్కామ్ కాల్ డిటెక్షన్




గూగుల్ స్కామ్ కాల్ డిటెక్షన్ అనే ఒక సరికొత్త సేఫ్టీ ఫీచర్‌ను తీసుకొచ్చింది. ఇది మనం ఫోన్ మాట్లాడుతున్నప్పుడు వచ్చే మోసపూరితమైన మాటలను కనిపెట్టి, మనల్ని అలర్ట్ చేస్తుంది. ఈ రోజుల్లో సైబర్ నేరగాళ్లు బ్యాంకు అధికారులలాగ లేక మనకు తెలిసిన వాళ్ల లాగానో నటించి ఫోన్లు చేస్తున్నారు. క్రెడిట్ కార్డు బ్లాక్ అయిందనో, లాటరీ వచ్చిందనో చెప్పి మన ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఇలాంటప్పుడు ఈ ఫీచర్ ఉపయోగపడతుంది. మనం కాల్ లిఫ్ట్? చేసినప్పుడు అవతలి వ్యక్తి మాట్లాడే మాట తీరులో తేడాను ఈ ఏఐ టెక్నాలజీ వెంటనే గమనిస్తుంది. ఇది ఫోన్ మాట్లాడుతున్నప్పుడు అవతలి వ్యక్తి అడిగే ప్రశ్నలను మన ఫోన్ లోపలే ఉన్న ఏఐ సిస్టమ్ జాగ్రత్తగా విశ్లేషిస్తుంది. ఉదాహరణకు అవతలి వ్యక్తి "మీ అకౌంట్ పాస్‌వర్డ్, ఓటీపీ చెప్పండి" అనడిగితే, ఇది మోసపూరితమైన కాల్ అని వెంటనే గుర్తిస్తుంది. మరుక్షణమే మన ఫోన్ స్క్రీన్ మీద పెద్దగా ఒక హెచ్చరికను చూపిస్తుంది. అంతేకాదు ఫోన్ అలర్ట్? సౌండ్?పాటు వైబ్రేట్ అవుతుంది. దాంతో మనం అలర్ట్ అయి వెంటనే కాల్ కట్ చేయొచ్చు. అయితే చాలామందికి మన మాటలు గూగుల్ వింటోందేమోననే డౌట్ రావొచ్చు. కానీ ఇక్కడ భయపడాల్సిన పనే లేదు. ఎందుకంటే మనం మాట్లాడే మాటలన్నీ కేవలం మన ఫోన్?లో మాత్రమే ప్రాసెస్ అవుతాయి. ఈ వాయిస్ డేటా ఏ రికార్డు రూపంలోనూ సేవ్ అవ్వదు. గూగుల్ కంపెనీ సర్వర్లకు కూడా వెళ్లదు. ఈ ఫీచర్ గూగుల్ పిక్సెల్, లేటెస్ట్ ఆండ్రాయిడ్ ఫోన్లలో అందుబాటులోకి రానుంది.

**ఓమ్ని.. ఓ మ్యాజిక్ టూల్!**

జెమిని ఓమ్ని అనేది గూగుల్ సృష్టించిన మ్యాజిక్ టూల్. నిజానికి ఇదొక మల్టీమోడల్ ఏఐ టూల్. ఇది కేవలం టెక్స్ట్ రాయడానికి, ఫొటోలు మార్చడానికి మాత్రమే కాదు. మీరు దీనికి కొన్ని డైలాగ్స్, ఫొటోలు, ఒక ఆడియో క్లిప్ ఇస్తే చాలు.. వాటన్నింటినీ అందంగా మేళవించి ఒక అద్భుతమైన సినిమా లెవెల్ వీడియోను క్షణాల్లో మీ కళ్లముందు ఉంచుతుంది. దీనికి మన రియల్ వరల్డ్?పై పూర్తి అవగాహన ఉంది. అందుకే ఇది క్రియేట్ చేసే వీడియోలు కార్టూన్లలా కాకుండా, సహజంగా కనిపిస్తాయి. ఇక ఇప్పుడు వీడియో ఎడిటింగ్ కోసం కూడా ఎలాంటి సాఫ్ట్‌వేర్‌లు నేర్చుకోవాల్సిన పనిలేదు. ఒక ఫ్రెండ్?తో మాట్లాడినట్లు "వెనుక బ్యాక్‌గ్రౌండ్ మార్చు" లేదా "బట్టల రంగు మార్చు" అని చెప్తే చాలు, మీరు ఇచ్చిన కమాండ్స్?కు తగ్గట్టువీడియోను మార్చేస్తుంది. ఇది ఇప్పుడు గూగుల్ ప్రీమియం ప్లాన్స్ ఉన్నవారితో పాటు, యూట్యూబ్ షార్ట్స్ చేసేవారికి అందుబాటులో ఉంది. టెక్నికల్ నాలెడ్జ్ లేకపోయినా, మీ ఊహలకు ప్రాణం పోసి మిమ్మల్ని ఒక ప్రొఫెషనల్ డైరెక్టర్‌గా మార్చే పవర్ ఈ జెమిని ఓమ్నికి ఉంది.

# అండమాన్‌లో భారీగా గ్యాస్ నిల్వలు..రెండో బావిలోనూ పరీక్షలు సక్సెస్: ఆయిల్ ఇండియా

న్యూఢిల్లీ: ప్రభుత్వ కంపెనీ ఆయిల్ ఇండియా లిమిటెడ్ (ఓఐఎల్), అండమాన్ సముద్రంలోని శ్రీ విజయపురం---3 బావి వద్ద భారీ సహజ వాయువు నిల్వలను కనుగొన్నట్లు అధికారికంగా ప్రకటించింది. అండమాన్ బేసిన్‌లో సంస్థకు ఇది రెండవ అతిపెద్ద విజయం. అంతకుముందు సెప్టెంబర్ 2025లో శ్రీ విజయపురం---2 బావి ద్వారా మొదటిసారి గ్యాస్ నిల్వలను వెలికితీశారు. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి ఈ చారిత్రాత్మక విజయాన్ని సోషల్ మీడియా ఎక్స్ ద్వారా వెల్లడించారు. తాజాగా గ్యాస్ కనుగొన్న బావి అండమాన్ దీవుల తూర్పు తీరానికి దాదాపు 15 కిలోమీటర్ల దూరంలో, 355 మీటర్ల నీటి లోతులో ఉంది. 1,900 మీటర్లకు

పైగా లోతులో జరిపిన పరీక్షల్లో నిరంతరాయంగా గ్యాస్ మంటలు వచ్చాయి. శ్రీ విజయపురం బ్లాక్‌లో తవ్విన మూడు బావుల్లో రెండు చోట్ల గ్యాస్ నిల్వలు బయటపడ్డాయి. దీంతో ఈ ఏరియాలో భారీ స్థాయిలో హైడ్రోకార్బన్ రిజర్వ్‌లు ఉన్నట్లు రుజువైంది. గతంలో కనుగొన్న విజయపురం-2 బావిలో 87శాతం స్వచ్ఛమైన మిథేన్ లభించింది. హైడ్రోకార్బన్




రిసోర్స్ అసెస్‌మెంట్ స్టడీ (హెచ్ఆర్ఏఎస్) ప్రకారం, అండమాన్ బేసిన్‌లో 270 కోట్ల బారెళ్ల చమురు, గ్యాస్ నిల్వలు (371 మిలియన్ మెట్రిక్ టన్నులు) ఉండొచ్చని అంచనా వేయగా, కేంద్ర మంత్రి పూరి మాత్రం ఇక్కడ ఏకంగా 1,160 కోట్ల బారెళ్ల ఇంధన నిల్వలు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# ఈ ఐదు హ్యాబిట్స్ మీకు ఉంటే..
# మంచి ఆరోగ్యం సొంతం

## నిత్యం వ్యాయామాలు చేయాల్సిందే
## పోషకాహారం తీసుకోవాలి
## ప్రతి రోజూ 7-9 గంటల పాటు నాణ్యమైన నిద్ర
## ఒత్తిడి ఎక్కువ కాకుండా చర్యలు తీసుకోవాలి

ఆరోగ్యంగా ఉండాలని కోరుకోని వారు ఉండరు. కానీ, మిగతా విషయాల పట్ల ఉన్న శ్రద్ధ ఆరోగ్యం విషయంలో చూపించరు. దీంతో క్రమంగా ఆరోగ్యానికి నష్టం జరుగుతుంటుంది. నడి వయసుకే ఎన్నో ఆరోగ్య సమస్యలు మొదలవుతుంటాయి. సాధారణంగా 60 ఏళ్లు దాటిన వారికి వృద్ధాప్యంలో అనారోగ్య సమస్యలు రావడం సహజం. కానీ 30-40 ఏళ్లకే ఆరోగ్యం విషయంలో సమస్యలు రావడం అంటే కచ్చితంగా శ్రద్ధ తీసుకోవాల్సిందే. 30-40 ఏళ్లకే వృద్ధాప్యపు ఛాయలు రాకూడదని కోరుకుంటే, 50 ఏళ్లు దాటినా నడి వయసు వారి మాదిరే యవ్వనంగా కనిపించాలంటే అదేమీ పెద్ద కష్టమైన విషయం కాదు. కాకపోతే కొన్ని చర్యలను పాటించాల్సి ఉంటుంది. వృద్ధాప్యంలో కణాలు దెబ్బతినడం, క్షీణించడం మొదలవుతుంది. కణాల మధ్య మెరుగైన కమ్యూనికేషన్ ప్రక్రియ బలహీనపడుతుంది. కొన్ని చర్యల ద్వారా ఈ ప్రక్రియలను నిలువరించామంటే యవ్వనంగా ఉండొచ్చు.

రోజువారీ వ్యాయామాలు జీవన విధానంలో భాగం చేసుకోవాలి. వారంలో కనీసం ఐదు రోజుల పాటు, రోజుకు 30-45 నిమిషాల పాటు చేయాల్సి ఉంటుంది. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, ఏరోబిక్ వ్యాయామాలు, జిమ్ లో కసరత్తులు ఏవైనా కావచ్చు. ముఖ్యంగా గుండె బలపడడానికి వ్యాయామాలు ఉంటాయి. వాటిని కూడా చేయాలి.

ఆహారానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలి. ఏదో ఒకటి లేదంటే రుచికరమైనది తినేశామంటే కుదరదు. తీసుకునే ఆహారం ఏదైనా కానీ, అందులో పోషకాలు ఉండాలి. ముడి ధాన్యాలు, తృణ ధాన్యాలు, కూరగాయలు, ఆకుపచ్చని



కూరగాయలు తీసుకోవాలి. అదే సమయంలో చక్కెరలు, ప్రాసెస్డ్ ఫుడ్స్, స్నాక్స్ తీసుకోకూడదు.

ఇక నాణ్యమైన నిద్ర చాలా అవసరం. రోజులో 7 నుంచి 9 గంటల వరకు నిద్ర పోవచ్చు. కాకపోతే ఈ నిద్ర కూడా కలత నిద్ర అవ్వకూడదు. అవాంతరాల్లేని నాణ్యమైన, గాఢనిద్ర అవ్వాలి. ఇందు కోసం నిద్రకు గంట ముందు నుంచి ఎలక్ట్రానిక్ ఉపకరణాలను వినియోగించకూడదు. పడకగదిలో వెలుతురు లేకుండా చూసుకోవాలి. నిద్రకు, రాత్రి భోజనానికి మధ్య 2 గంటల విరామం ఉండాలి.


ఒత్తిడి లేకుండా చూసుకోవడం కూడా ఆరోగ్యం పరంగా అత్యంత అవసరం. ఒత్తిడి ఎక్కువైపోతే కణాలకు నష్టం జరుగుతుంది.

మధుమేహం, బీపీ, కేన్సర్, గుండె జబ్బుల వంటి సమస్యలు స్ట్రెస్ వల్ల వస్తాయని ఎన్నో అధ్యయనాల్లో వెల్లడైంది. ఆదుర్దాగా కాకుండా కాస్త నిదానంగా పనులు చేసుకోవడం, సమయానికి ముందుగానే బయల్దేరడం, మెడిటేషన్, యోగాసనాలు స్ట్రెస్ నుంచి విముక్తి కల్పిస్తాయి.

ఇక సామాజిక సంబంధాలు కూడా మన ఆరోగ్యం విషయంలో ప్రభావం చూపిస్తాయి. మంచి స్నేహితులతో, కుటుంబ సభ్యులతో తగినంత సమయం గడపాలి.

# రుణగ్రహీతలపై వడ్డీ భారం పెరుగుతోంది

## ఆర్‌బీఐ రెపోరేటు సవరించకున్నా ఇదీ పరిస్థితి
## డిపాజిట్ల వ్యయాలు అధికమవుతున్నందునే



భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) తన తాజా పరపతి విధాన సమీక్షలో రెపో రేటును 5.25% వద్దే స్థిరంగా ఉంచింది. అంతర్జాతీయ అనిశ్చితులు, ఇంధన ధరల వల్ల దేశీయంగా ద్రవ్యోల్బణం పెరుగుతున్న దృష్ట్యా ఆర్‌బీఐ తటస్థ వైఖరి అవలంబించినా, సామాన్య రుణగ్రహీతలకు మాత్రం వడ్డీ భారం పెరిగే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పాలసీ రేట్లు మారకపోయినా, బ్యాంకులు తమ అంతర్గత విధానాల ద్వారా రుణాలపై వడ్డీరేట్లు పెంచుతున్నాయి. డిపాజిట్లు ఆకర్షించేందుకు ఆ వడ్డీరేట్లు పెంచాల్సి రావడానికి తోడు, రుణాలకు క్రెడిట్ స్కోరుతో ముడిపడి ఉన్న రిస్కు ఆధారిత ధరల నిర్ణయమే దీనికి ప్రధాన కారణం.

**డిపాజిట్లు పెంచాలంటే**

ప్రస్తుతం బ్యాంకింగ్ వ్యవస్థలో ప్రధాన సమస్య డిపాజిట్లు-రుణ వృద్ధి మధ్య ఉన్న అసమతుల్యత. రుణాలు తీసుకునే వారి సంఖ్య బాగా పెరిగినా, బ్యాంకుల వద్దకు వస్తున్న డిపాజిట్లు ఆ స్థాయిలో పెరగడం లేదు. ప్రజలు తమ పొదుపు మొత్తాన్ని బ్యాంకు డిపాజిట్ల కంటే ఈక్విటీ మార్కెట్లు, ఇతర ఆర్థిక సాధనాల వైపు మళ్లిస్తుండటమే ఇందుకు కారణం. నిధుల లభ్యత కోసం డిపాజిట్లపై అధిక వడ్డీ ఇవ్వాల్సిన పరిస్థితి బ్యాంకులకు వస్తోంది. డిపాజిట్ల సమీకరణ ఖరీదుగా మారినప్పుడు, బ్యాంకులు తమ లాభదాయకత/నికర వడ్డీ మార్జిన్ (నిమ్) కాపాడుకోవడానికి రుణాలపై వడ్డీ రేట్లు పెంచుతుంటాయి. ప్రస్తుత పరిస్థితి ఇదే.

**క్రెడిట్ స్కోరును చూపిస్తూ..**

రెపో ఆధారిత వడ్డీ రేట్ల (ఆర్ఎల్ఎల్ఆర్) విధానాన్ని పాటిస్తూనే, రుణాలపై వడ్డీరేటు నిర్ణయించేందుకు క్రెడిట్ స్కోరును బ్యాంకులు ప్రధానంగా చూస్తున్నాయి. గృహ, వాహన రుణాల మంజూరులో క్రెడిట్ స్కోరుపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తున్నాయి. దీన్నే రిస్కు ఆధారిత ధరల నిర్ణయంగా పిలుస్తుంటారు.

రుణగ్రహీత క్రెడిట్ స్కోరు 800 కంటే ఎక్కువగా ఉంటే, సురక్షితమని బ్యాంకులు భావిస్తున్నాయి. వీరికి తక్కువ వడ్డీకే రుణాలు ఇస్తున్నాయి.

క్రెడిట్ స్కోరు 750 కన్నా తక్కువగా ఉంటే.. అదనంగా వడ్డీ రేటును 'రిస్క్ ప్రీమియం' పేరుతో వసూలు చేస్తున్నాయి. సాధారణ వడ్డీ కంటే ఎక్కువ భారం పడుతుంది.

క్రెడిట్‌స్కోర్ 650-699 మధ్య ఉన్న వారు రుణం తీసుకోవాలంటే, రెపో రేటుపైన 4 శాతానికి పైగానే బ్యాంకులు వడ్డీ వసూలు చేస్తున్నాయి. ఉదాహరణకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)నే తీసుకుంటే.. ఈబీఎల్‌ఆర్ 7.90% ఉంది. గృహరుణాలపై వడ్డీ రేటు 7.25-9.55% మధ్యలో ఉంది. మంచి స్కోరున్న వారికి 7.25 శాతానికే రుణం ఇస్తోంది. స్కోరు తగ్గుతున్న కొద్దీ.. వడ్డీ రేటు పెరుగుతూ ఉంటుంది. పాత రుణగ్రహీతలకూ ఈ క్రెడిట్ స్కోరు ఆధారిత వడ్డీ రేటును వర్తింపజేసేందుకు బ్యాంకులు ప్రయత్నిస్తున్నాయి.

**ఎంసీఎల్‌ఆర్ పెంపు దిశగా అడుగులు**

రెపో రేటుతో నేరుగా ముడిపడి ఉన్న ఆర్ఎల్ఎల్ఆర్ కాకుండా, బ్యాంకులు ఇప్పుడు తమ అంతర్గత బెంచ్‌మార్క్ ఎంసీఎల్‌ఆర్ (నిధుల వ్యయం ఆధారిత వడ్డీరేటు)ను పెంచే అవకాశం కనిపిస్తోంది. అంటే నిధుల సమీకరణకు తమకు అవుతున్న వ్యయం ఆధారంగా ఈ రేటును నిర్ణయిస్తాయి. డిపాజిట్ల సేకరణ ఖరీదైతే, బ్యాంకులు ఎంసీఎల్‌ఆర్ శాతాలను సవరిస్తాయి. దీనివల్ల పాత రుణగ్రహీతలపైనా వడ్డీ భారం పెరుగుతుంది.

**డిపాజిటర్లకు మేలు..**

ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీపై ఆధారపడే వారికి ఇప్పుడు మంచి కాలమే అని చెప్పొచ్చు. డిపాజిట్లపై ఒకప్పుడు 6 శాతానికి దిగువన ఉన్న వడ్డీ రేట్లు, మళ్లీ పెరుగుతున్నాయి. ముఖ్యంగా స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు 8.10% పైగానే వడ్డీ ఇస్తున్నట్లు ప్రకటిస్తున్నాయి. పెట్టుబడిపై ఎలాంటి నష్టభయం లేకుండా, హామీతో కూడిన రాబడి కావాలనుకున్న వారికి, ఇప్పుడున్న పరిస్థితుల్లో ఫిక్స్‌డ్ డిపాజిట్లు మంచి అవకాశమే అని చెప్పొచ్చు.

**రుణగ్రహీతలు ఏం చేయాలి?**


స్కోరుపై దృష్టి: రుణం తీసుకోవడానికి కనీసం 3-6 నెలల ముందు నుంచే క్రెడిట్ కార్డ్ బిల్లులు, ఈఎంఐలు సకాలంలో చెల్లించాలి.

వడ్డీ రేట్లను పోల్చుకోండి: వివిధ బ్యాంకులు మీ క్రెడిట్ స్కోరుకు ఎంత వడ్డీ ఇస్తున్నాయో పోల్చి చూసుకోవాలి.

రిస్కు ప్రీమియం: కేవలం బేస్ రేటునే కాకుండా, మీ క్రెడిట్ స్కోరు ఆధారంగా ఎంత వడ్డీ అదనంగా విధిస్తున్నారో అడిగి తెలుసుకోవాలి.

# కిడ్నీల ఆరోగ్యానికి మంచి నీళ్ల సాయం... అంతా ఇంతా కాదు!

## జీవరాశి మనుగడకు కీలకంగా ఉన్న మంచినీరు
## శరీరంలో నీటి శాతం తగ్గకుండా చూసుకోవాలంటున్న నిపుణులు
## తగినంత నీరు తాగకపోతే యూరిక్ యాసిడ్ పేరుకుపోయే ప్రమాదం
## కిడ్నీల్లో రాళ్లు, గౌట్ వంటి సమస్యలకు ప్రధాన కారణం యూరిక్ యాసిడ్



భూమిపై జీవానికి ప్రాణాధారం నీరు. మనిషి ఆరోగ్యాన్ని పరిరక్షించడంలో కీలకపాత్ర నీటిదే. ముఖ్యంగా కిడ్నీల పనితీరుకు తోడ్పాటు అందిస్తూ మంచి నీరు అత్యంత ప్రముఖ పాత్ర పోషిస్తుంది. అయితే, నీళ్లు కిడ్నీల ఆరోగ్యాన్ని ఎలా కాపాడతాయో చూద్దాం!

మానవ దేహంలోని వ్యర్థాలు మలమూత్రాల రూపంలో విసర్జితమవుతాయని తెలిసిందే. మూత్రం ద్వారా యూరిక్ యాసిడ్ వంటి ఘాటైన పదార్థాలు బయటికి పోతాయి. కొన్నిరకాల పదార్థాలు తిన్నప్పుడు, కూల్ డ్రింక్స్, మద్యం సేవించినప్పుడు శరీరంలో యూరిక్ యాసిడ్ అధిక మొత్తంలో పేరుకుపోతుంది. దీన్ని బయటికి పంపించే పని కిడ్నీలదే.

అయితే నీరు తక్కువగా తాగడం వల్ల శరీరంలో పెరిగిపోయిన యూరిక్ యాసిడ్ నిల్వలను కిడ్నీలు పూర్తిగా విసర్జించలేవు. దాంతో కిడ్నీలో రాళ్లు, గౌట్ వంటి కీళ్ల సమస్యలు ఉత్పన్నమవుతాయి. ఇలాంటి సమస్యలతో వైద్యుల వద్దకు వెళితే, వారు వీలైనంత అధికంగా మంచినీళ్లు తాగమనే చెబుతారు. మంచినీళ్లు తాగడం వల్ల రక్తంలోని యూరిక్ యాసిడ్ పల్చబడుతుంది. అప్పుడది కిడ్నీల ద్వారా వడపోతలకు గురై వ్యర్థాలు మూత్రం ద్వారా వెలుపలికి వచ్చేస్తాయి. నీళ్లు సరిగా తాగకపోతే, మూత్రం మరింత గాఢతను సంతరించుకుంటుంది . కిడ్నీలు యూరిక్ యాసిడ్ ను వడపోయడంలో సమర్థవంతంగా పనిచేయలేవు. అలాంటప్పుడు యూరిక్ యాసిడ్ శరీరంలో అధిక మొత్తంలో పోగుపడుతుంది. అది ఘనీభవించి రాళ్లుగా మారుతుంది. ఇతర అనారోగ్య సమస్యలు కూడా మొదలవుతాయి.

శరీరంలో యూరిక్ యాసిడ్ అధికంగా ఉత్పత్తికావడానికి పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ఒబేసిటీతో బాధపడుతున్న వారిలో యూరిక్ యాసిడ్ స్థాయులు అధికంగా ఉంటాయని తెలిపారు. మంచినీళ్లు ఎక్కువగా తాగకపోవడం వల్ల ఆరోగ్యకరమైన శరీర బరువును కొనసాగించలేరని, ఇలాంటివాళ్లు బరువు పెరగడమో, ఊబకాయులుగా మారడమో జరుగుతుందని, దాంతో యూరిక్ యాసిడ్ తో కలిగే సమస్యల బారినపడుతుంటారని నిపుణులు వివరించారు. లేకపోతే కిడ్నీలపై విపరీతమైన భారం పడుతుందని, క్రమంగా ఇది కిడ్నీల వైఫల్యానికి దారితీస్తుందని వివరించారు. ఇలాంటి సమస్యల బారినపడకూడదనుకుంటే అందుకు నీళ్లే ఔషధం అని స్పష్టం చేశారు. నీళ్లు కిడ్నీల పనితీరునే కాకుండా, విషపదార్థాల ఏరివేతలో సహాయపడే కాలేయానికి తోడ్పాటునందిస్తాయని తెలిపారు. శరీరంలో హానికర పదార్థాల వడపోతకు సహకరించే ఏ అవయవానికైనా మంచి నీళ్లే మంచి మిత్రుడు అనొచ్చని పేర్కొన్నారు.

# అరంగేట్రంలోనే మానవ్ సుతార్ అదుర్స్..
# ఆఫ్ఘన్‌పై పట్టుబిగించిన భారత్

**మొహాలీలో భారత్-ఆఫ్ఘన్ ఏకైక టెస్టు**

**564 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ డిక్లేర్ చేసిన భారత్**

**కెరీర్ లో తొలి టెస్టు ఆడుతున్ స్పిన్నర్ మానవ్ సుతార్‌కు 3 వికెట్లు**

**రెండో రోజు ఆట ముగిసేసరికి ఆఫ్ఘనిస్థాన్ 113/5**

**451 పరుగుల భారీ ఆధిక్యంలో టీమిండియా**

**ఫాలో-ఆన్ గండంలో ఆఫ్ఘన్ జట్టు**



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆఫ్ఘనిస్థాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్టు మ్యాచ్‌లో టీమిండియా పూర్తి ఆధిపత్యం ప్రదర్శిస్తోంది. తొలి ఇన్నింగ్స్ లో భారీ స్కోరు సాధించిన గిల్ సేన, అనంతరం బౌలింగ్‌లోనూ చెలరేగి ఆఫ్ఘన్ జట్టును పీకల్లోతు కష్టాల్లోకి నెట్టింది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి ఆఫ్ఘనిస్థాన్ 5 వికెట్ల నష్టానికి 113 పరుగులు చేసింది. భారత జట్టు కంటే ఇంకా 451 పరుగులు వెనుకబడి ఉంది. అరంగేట్రం చేసిన లెఫ్టార్మ్ స్పిన్నర్ మానవ్ సుతార్ 3 వికెట్లతో అద్భుత ప్రదర్శన చేశాడు.అంతకుముందు, 564/8 పరుగుల వద్ద భారత్ తన తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. వాషింగ్టన్ సుందర్ (52 నాటౌట్) బాధ్యతాయుతమైన అర్ధశతకం సాధించగా, మహమ్మద్ సిరాజ్ (22) మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. సుందర్ హాఫ్ సెంచరీ పూర్తి కాగానే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి, బౌలర్లకు రెండు సెషన్ల సమయం ఇచ్చాడు.తొలి ఇన్నింగ్స్ ఆడేందుకు బరిలో దిగిన ఆఫ్ఘనిస్థాన్ ఆదిలోనే తడబడింది. పదునైన బంతులతో అదరగొట్టిన మానవ్ సుతార్, అబ్దుల్ మాలిక్‌ను తన తొలి వికెట్‌గా పెవిలియన్‌కు పంపాడు. ఆ తర్వాత ప్రసిద్ధ్ కృష్ణ నిప్పులు చెరిగే బంతితో సెదిఖుల్లా అటల్ వికెట్ తీశాడు. కట్టుదిట్టమైన బౌలింగ్‌తో బ్యాటర్లపై ఒత్తిడి పెంచిన సుతార్, రహ్మానుల్లా గుర్బాజ్‌ను కూడా ఔట్ చేశాడు. కవైపు వికెట్లు పడుతున్నా, రహ్మత్ షా (43 నాటౌట్) ఒంటరి పోరాటం చేశాడు. ఈ క్రమంలోనే టెస్టు క్రికెట్‌లో 1000 పరుగులు పూర్తి చేసుకున్న తొలి ఆఫ్ఘన్ ఆటగాడిగా రికార్డు సృష్టించాడు. కెప్టెన్ హష్మతుల్లా షాహిదితో కలిసి 36 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పినప్పటికీ, ప్రసిద్ధ్ కృష్ణ అతడిని ఎల్బీడబ్ల్యూగా వెనక్కి పంపాడు. కాసేపటికే అఫ్సర్ జజాయ్, సుతార్ బౌలింగ్‌లో రిటర్న్ క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. దీంతో ఆఫ్ఘనిస్థాన్ ఫాలో-ఆన్ గండంలో పడింది. రేపు ఆటకు మూడు రోజు కాగా, ఆఫ్ఘన్ జట్టును వీలైనంత త్వరగా ఆలౌట్ చేయాలని టీమిండియా భావిస్తోంది.

# టీజీ 20 ఆటగాళ్ల వేలం: తిలక్ వర్మ కోసం పోటాపోటీ...
# డీజీపీ సీవీ ఆనంద్ తనయుడికి రూ.17 లక్షలు

- హైదరాబాద్‌లో ప్రారంభమైన తొలి టీజీ20 లీగ్ ఆటగాళ్ల వేలం
- రికార్డు స్థాయిలో రూ.33 లక్షలకు అమ్ముడైన తిలక్ వర్మ
- తిలక్‌ను దక్కించుకున్న మెదక్ ఫాల్కన్స్ ఫ్రాంచైజీ
- మహ్మద్ సిరాజ్‌కు రూ.14 లక్షలు, సీవీ మిలింద్‌కు రూ.17 లక్షలు
- ఎనిమిది ఫ్రాంచైజీల మధ్య హోరాహోరీగా సాగుతున్న వేలం పాట

**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలోని స్థానిక క్రికెట్ ప్రతిభను వెలుగులోకి తెచ్చే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సీఏ) ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ టీ20 (టీజీ20) లీగ్ తొలి సీజన్ ఆటగాళ్ల వేలం ప్రక్రియ ఉత్సాహభరితంగా ప్రారంభమైంది. రామోజీ ఫిల్మ్ సిటీలోని ప్రిన్సెస్ కన్వెన్షన్ సెంటర్‌లో ఆదివారం జరుగుతున్న ఈ వేలంలో యువ సంచలనం, టీమిండియా ఆటగాడు తిలక్ వర్మ రికార్డు ధర పలికాడు. ఐకాన్ ప్లేయర్ల జాబితాలో ఉన్న తిలక్ వర్మను 'మెదక్ ఫాల్కన్స్' ఫ్రాంచైజీ ఏకంగా రూ.33 లక్షల భారీ మొత్తానికి కొనుగోలు చేసింది.ఈ వేలం కోసం సుమారు 1300 మందికి పైగా హెచ్ సీఏ రిజిస్టర్డ్ క్రికెటర్లు తమ పేర్లను నమోదు చేసుకోగా, తుది జాబితాలో 160 మంది ఆటగాళు వేలానికి వచ్చారు. 8 ఫ్రాంచైజీలు ఈ వేలంలో పాల్గొంటున్నాయి. ప్రతి ఫ్రాంచైజీకి ఆటగాళ్లను కొనుగోలు చేసేందుకు రూ.60 లక్షల పర్సును కేటాయించారు. ఐకాన్ ప్లేయర్ల జాబితాలో ఉన్న తిలక్ వర్మ కోసం మెదక్ ఫాల్కన్స్, పాలమూరు స్ట్రైకర్స్ మధ్య తీవ్రమైన పోటీ నెలకొంది. చివరి వరకు ఉత్కంఠగా సాగిన బిడ్డింగ్‌లో మెదక్ ఫ్రాంచైజీ భారీ ధరకు తిలక్‌ను సొంతం చేసుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది.ఇక టీమిండియా స్టార్ పేసర్ మహ్మద్ సిరాజ్‌ను 'వరంగల్ వారియర్స్' ఫ్రాంచైజీ రూ.14 లక్షలకు దక్కించుకుంది. అయితే, సిరాజ్ కంటే ఎక్కువగా తెలంగాణ డీజీపీ సీవీ ఆనంద్ తనయుడు, దేశవాళీ సీనియర్ పేసర్ సీవీ మిలింద్ ధర పలకడం విశేషం. మిలింద్‌ను 'అన్విత ఖమ్మం ఏసెస్' జట్టు రూ.17 లక్షలకు కొనుగోలు చేసింది. ఇది దేశవాళీ టోర్నీల్లో ఆటగాళ్ల ప్రదర్శనకు ఫ్రాంచైజీలు ఇస్తున్న ప్రాధాన్యతను స్పష్టం చేస్తోంది.ఇతర కీలక ఆటగాళ్లలో రవికిరణ్‌ను పాలమూరు స్ట్రైకర్స్ రూ.13 లక్షలకు, రవితేజను మెదక్ జట్టు రూ.12 లక్షలకు, అమన్ రావును వరంగల్ వారియర్స్ రూ.12 లక్షలకు కొనుగోలు చేశాయి. తనయ్ త్యాగరాజన్ (రంగారెడ్డి), ప్రగ్యాన్ రెడ్డి (పాలమూరు), అజయ్‌దేవ్ గౌడ్ (హైదరాబాద్), మహ్మద్ ఆర్ఫాజ్ అహ్మద్ (నల్గొండ), అభిరత్ రెడ్డి (హైదరాబాద్) వంటి ఆటగాళ్లు రూ.11 లక్షల చొప్పున ధర పలికారు. మరో ఐకాన్ ప్లేయర్ తన్మయ్ అగర్వాల్‌ను కరీంనగర్ డైమండ్స్ రూ.8 లక్షలకు సొంతం చేసుకుంది.

ప్రముఖ ఆక్షనీర్ చారు శర్మ ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ ప్రొఫెషనల్‌గా సాగుతోంది. ఈ లీగ్‌లో మొత్తం 8 జట్ల మధ్య 21 రోజుల పాటు 32 మ్యాచ్‌లు జరగనున్నాయి. హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ స్టేడియం ఈ టోర్నమెంట్‌కు వేదిక కానుంది. ఆటగాళ్లపై ఫ్రాంచైజీలు చూపిస్తున్న ఆసక్తి, కురిపిస్తున్న కాసుల వర్షం చూస్తుంటే తొలి సీజన్ టీజీ20 లీగ్ విజయవంతం కావడం ఖాయమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## IPL ట్రోఫీలు గెలిపించిన పాటిదార్?కి టీమిండియాలోకి నో ఎంట్రీ.. అందరికీ ఛాన్స్ ఇవ్వలేమన్న BCCI

**హైదరాబాద్ పెన్ పవర్:** భారత క్రికెట్ లో ఎంత ప్రతిభ ఉన్నప్పటికీ, కొన్నిసార్లు లక్, సెలక్టర్ల దయ లేకపోతే జాతీయ జట్టులో చోటు దక్కించుకోవడం ఎంత కష్టమో చెప్పడానికి పక్కా ఎగ్జాంపుల్.. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు టీమ్ కి వరుసగా రెండుసార్లు ఐపీఎల్ ట్రోఫీలు అందించి హిస్టరీ క్రియేట్ చేసిన రజత్ పాటిదార్ కు బీసీసీఐ సెలక్షన్ కమిటీ గట్టి షాక్ ఇచ్చింది.

**పాటిదార్ సెలక్ట్ చేయకపోవడంపై వివాదం:**
రాబోయే ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్ లతో పాటు ఆసియా క్రీడల కోసం ప్రకటించిన భారత టీ20 స్క్వాడ్ లో రజత్ పాటిదార్ పేరు ఎక్కడా కనిపించకపోవడం ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో తీవ్ర వివాదానికి దారి తీసింది. ఇప్పటివరకు 192.69 స్ట్రైక్ రేట్ తో పాటు ఏకంగా 501 పరుగులు బాదాడు. ఇందులో 30 ఫోర్లు, 42 సిక్సులు ఉన్నాయి. ముఖ్యంగా 12 నుంచి 16 ఓవర్ల మధ్య కేవలం 108 బంతుల్లోనే 216.67 స్ట్రైక్ రేట్ తో 234 రన్స్ చేశాడు. అలాగే డెత్ (17--20) ఓవర్లలో పాటిదార్ బ్యాటింగ్ స్ట్రైక్ రేట్ ఏకంగా 278.57గా ఉంది.. చివరి నాలుగు ఓవర్లలో బౌలర్లను ఏ రేంజ్ తో రజత్ ఉతికేశాడో మీరు అర్థం చేసుకోవచ్చు.

**అజిత్ అగార్కర్ ఏమ్మన్నారంటే:**
శనివారం భారత టీ20 స్క్వాడ్ ని ప్రకటించిన తర్వాత బీసీసీఐ చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ మాట్లాడుతూ.. రజత్ పాటిదార్ ని ఎందుకు జట్టులోకి తీసుకోలేదో మీడియాకి చెప్పుకొచ్చాడు. భారత్ లో చాలా మంది టాలెంట్ ప్లేయర్స్ ఉన్నారు, డైరెక్టుగా జట్టులోకి వచ్చే సత్తా ఉన్నోళ్లు ఎంతో మంది ఉన్నారు.. కానీ మేము కేవలం 15 మందిని మాత్రమే ఎంపిక చేస్తాం.. ప్రస్తుతం ఆడుతున్న ఆటగాళ్లు కూడా బాగానే పర్ఫార్మ్ చేస్తున్నారు.. మేము బెస్ట్ స్క్వాడ్ నే సెలక్ట్ చేస్తాం.. కొందరికి ఛాన్స్ మిస్ కావడం సహజమే అని సర్దిచెప్పే ప్రయత్నం చేశాడు అగార్కర్.

**ఐర్లాండ్, ఇంగ్లాండ్ సిరీస్‌లకి తుది జట్లు:**
శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు సామ్సన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివమ్ దూబే, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, హర్షిత్ రాణా, రవి బిష్ణోయ్.

# టాలీవుడ్‌లో సీక్వెల్స్ హవా - 5000 కోట్ల భారీ బిజినెస్!

టాలీవుడ్ ఇప్పుడు సరికొత్త రికార్డుల దిశగా అడుగులు వేస్తోంది. ఒకప్పుడు సీక్వెల్స్ అంటే కేవలం ఒక సినిమా విజయవంతమైతే దానికి పొడిగింపుగా మాత్రమే చూసేవారు. కానీ నేడు ట్రెండ్ పూర్తిగా మారిపోయింది. కథ రాసుకునేప్పుడే దానిని ఒకటి కంటే ఎక్కువ భాగాలుగా.. పెద్ద సినిమాటిక్ యూనివర్స్‌గా మలిచేందుకు దర్శక,రచయితలు ఆసక్తి చూపిస్తున్నారు. రాబోయే మూడేళ్లలో టాలీవుడ్ నుంచి దాదాపు అరడజనుకు పైగా భారీ సీక్వెల్ చిత్రాలు బాక్సాఫీస్ వద్ద దండయాత్రకు సిద్ధమవుతున్నాయి. ట్రేడ్ వర్గాల తాజా అంచనాల ప్రకారం కేవలం ఈ సీక్వెల్స్ మార్కెట్ విలువ .. బిజినెస్ సామర్థ్యం దాదాపు 5,000 కోట్లకు పైగానే ఉంటుందని అంచనా.



ఈ భారీ సీక్వెల్స్ రేసులో అందరికంటే ముందు వరుసలో నిలుస్తున్నారు పాన్-ఇండియా స్టార్ ప్రభాస్. ఇతడు నటించిన విజువల్ వండర్ -కల్కి 2898 ాణ- మొదటి భాగం సృష్టించిన సంచలనం అందరికీ తెలిసిందే. ప్రస్తుతం దీనికి కొనసాగింపుగా -కల్కి 2- షూటింగ్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. దీంతో పాటు ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో రిలీజ్ -సలార్- కూడా బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లను రాబట్టింది. ఈ హై-వోల్టేజ్ యాక్షన్ డ్రామా సీక్వెల్ -సలార్ 2: శౌర్యాంగ పర్వం- చిత్రాన్ని 2027లో సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ప్రశాంత్ నీల్ ఇతర ప్రాజెక్టులను పూర్తి చేసిన వెంటనే 2028 సమ్మర్ కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయడానికి పక్కా షెడ్యూల్‌ను సిద్ధం చేశారు. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ప్రాజెక్ట్ 'ఓజి'. ముంబై అండర్‌వరల్డ్ బ్యాక్‌డ్రాప్‌లో సుజీత్ ఎంతో స్టైలిష్‌గా తెరకెక్కించిన గ్యాంగ్‌స్టర్ డ్రామా మొదటి భాగానికి విపరీతమైన క్రేజ్ వచ్చింది. దీంతో ఈ చిత్రానికి సీక్వెల్ ఉంటుందని మేకర్స్ ఇప్పటికే క్లారిటీ ఇచ్చేసారు. పవన్ కళ్యాణ్ రాజకీయ, వ్యక్తిగత డేట్స్‌పై ఆధారపడి -ఓజి 2- కథను మరింత వైలెంట్‌గా, గ్లోబల్ స్టాండర్డ్స్‌లో సుజీత్ సిద్ధం చేస్తున్నారు.అన్ని అనుకూలిస్తే 2027 ద్వితీయార్థంలో ఈ సీక్వెల్ పట్టాలెక్కే అవకాశం ఉంది. గ్లోబల్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో పవన్‌ను నెక్స్ట్ లెవెల్‌లో చూపించేలా ఈ స్క్రిప్ట్ ఉండబోతోంది. యువ దర్శకుడు ప్రశాంత్ వర్మ-హను-మాన్- చిత్రంతో బ్లాక్‌బస్టర్ విజయాన్ని అందుకోవడమే కాదు. -ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్- ను స్థాపించారు. ఇందులో భాగంగానే అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న -జై హనుమాన్- చిత్రం ఇప్పటికే సెట్స్ పైకి వెళ్లింది. మొదటి భాగం సృష్టించిన మైలురాయిని అధిగమించేలా మరింత భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో బలమైన పురాణ కథాంశంతో సీక్వెల్‌ను ప్రశాంత్ వర్మ మలుస్తున్నారు.

భక్తి, కమర్షియల్ ఎలిమెంట్స్ కలయికగా రాబోతున్న చిత్రంపై ట్రేడ్ వర్గాల్లో భారీ అంచనాలున్నాయి. -మిరాయ్- కి సీక్వెల్ గా -మిరాయ్ 2- కూడా ప్రకటించిన సంగతి తెలిసిందే. తేజ సజ్జా- కార్తీక్ ఘట్టమనేని కాంబినేషన్ లో రాబోతున్న చిత్రమిది. ఇదే హీరోతో ప్రశాంత్ వర్మ పర్యవేక్షణలో -జాంబీ రెడ్డి 2- కూడా రెడీ అవుతోంది. ఈ భారీ లైనప్ ఆధారంగా టాలీవుడ్ లో 5000 కోట్లకు పైగానే బిజినెస్ జరుగుతుందనే చర్చ ఫిలిం సర్కిల్స్ లో జరుగుతోంది.



సొగసైన పింక్ చీర లుక్‌లో మాళవిక సి మీనన్ స్టన్స్



జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఫ్లాష్ ట్రెండ్‌ను నాశనం చేసింది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965